VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక
సంపుటి: 4 సంచిక: 8, పేజీలు - 08
బుధవారం, మే 1, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## బీఆర్ఎస్ అన్ని సమస్యలను
# పది సీట్లు తీర్చేస్తాయా.?

### - కేసీఆర్, కేటీఆర్ అంచనాలు పెంచుకుంటున్నారా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పది నుంచి పన్నెండు సీట్లు గెలిస్తే రాజకీయాలు మారిపోతాయని అంటున్నారు. రాష్ట్ర రాజకీయాలతో పాటు ఢిల్లీ రాజకీయాలు కూడా మారిపోతాయని కేటీఆర్ నమ్మకం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని ఢిల్లీలో తమ మద్దతుతోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తుందని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తే ఓడించారు కానీ పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం పది నుంచి పన్నెండు సీట్లు ఇవ్వాలన్నట్లుగా ఆయన ప్రజల్ని కోరుతున్నారు.

#### బీఆర్ఎస్ కు ఓట్లేయకపోతే తెలంగాకు నష్టమని బీఆర్ఎస్ ప్రచారం

బీఆర్ఎస్‌కు పది నుంచి పన్నెండు సీట్లు ఇస్తే హైదరాబాద్ ను యూటీ కాకండా కాపాడుతామని రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డం పడతామని మోటార్లకు మీటర్లు పెట్టకుండా చూసుకుంటామని బీఆర్ఎస్ అగ్రనేతలు చెబుతున్నారు. ఎన్నికల ప్రచార సభల్లో తమకు ఎన్ని సీట్లు ఇవ్వాలో ఆ సీట్లతో ఏం చేస్తామో బీఆర్ఎస్ అగ్రనేతలు నేరుగా చెబుతున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తిరుగులేని విజయం సాధించింది. తెలంగాణ మొత్తం కేసీఆర్ మేనియాలో ఉంది.

అలాంటి సమయంలో పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి. అప్పటి మిత్రుడు ఓవైసీకి ఒకటి వదిలేసి సారు, కారు పదహారు అనే నినాదాన్ని అందుకున్నారు. చాలా మంది కేసీఆర్ స్వీప్ చేస్తారని అనుకున్నారు. తీరా ఎన్నికల ఫలితాలు చూస్తే బీఆర్ఎస్ తొమ్మి లో క్ సభ సీట్ల దగ్గర ఆగిపోయింది. అంత పాజిటివ్ వాతావరణం ఉన్న కాలంలోనే పార్లమెంట్ సీట్లు తొమ్మిది అంటే తొమ్మిద వస్తే అధికారం కోల్పోయి నేతలంతా వలస పోతున్న సమయంలో పది నుంచి పన్నెండు సీట్లు వస్తాయా అన్నది చర్చనీయాంశంగా మారింది.

#### పది నుంచి పన్నెండు సీట్లు వస్తే బీఆర్ఎస్ కీలక పాత్ర

పది నుంచి పన్నెండు సీట్లు ఇస్తే చాలు తమ చేతికి చక్రం వచ్చినట్లేనని కేటీఆర్ నమ్మకంగా ఉన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీకి పూర్తి మెజార్టీ రాదని పది సీట్ల షార్టేజ్ లో పడుతుందని ఆ పది సీట్లు తమవే అయితే ఇక చక్రం తిప్పడానికి ఢిల్లీలో కావాల్సినంత స్పేస్ దొరికినట్లేనని అనుకుంటున్నారు. కేటీఆర్ రాజకీయ మిత్రుడు జగన్ మోహన్ రెడ్డిది కూడా ఇదే ఆశ. కేంద్రంలో పూర్తి మెజార్టీ లేని ప్రభుత్వం రావాలని తమపై ఆధారపడాలని ఆయన కోరుకుంటున్నారు. ఆ విషాయన్ని నేరుగానే చెబుతున్నారు. వీరందరికి ఆదర్శం చంద్రబాబునాయుడు. ఇండియాలో సంకీర్ణ శకం నడిచిప్పుడు చంద్రబాబునాయుడు డిల్లీలో చక్రంతిప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన పనులు చేయించుకున్నారు. అయితే యూపీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి ప్రాంతీయ పార్టీల

6లో

## ఇప్పుడే ఎందుకు
# అరెస్టు చేశారు.?

### - ఈడీని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను సార్వత్రిక ఎన్నికల వేళ అరెస్ట్ చేయడంపై ఈడీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అసలు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సమయంపై సుప్రీంకోర్టు మంగళవారం ప్రశ్నలు లేవనెత్తింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడంపై సమాధానం ఇవ్వాలని ఈడీకి సూచించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడాన్ని సవాలు చేస్తూ అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం రెండో రోజు విచారణ జరిపింది. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సమయానికి సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఈడీ తరఫున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజును సమాధానం కోరింది. "జీవితం, స్వేచ్ఛ చాలా ముఖ్యమైనవని మీరు వాటిని కాదనలేరు" అని పేర్కొన్న

6లో

## గుజరాత్ పెత్తనమా.?
# తెలంగాణ పౌరుషమా.?

- మోదీ ఏపీకి మట్టి, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారు
- హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపణ
- రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోందని వ్యాఖ్య
- బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు ఖరారు - కేసీఆర్ మాటలే సాక్ష్యమన్న రేవంత్




**వరంగల్ (ప్రశ్న న్యూస్)** వరంగల్ జిల్లా పరకాల జన జాతర సభలో రేవంత్ రెడ్డి కేసీఆర్, నరేంద్ర మోదీలపై మండిపడ్డారు. కేసీఆర్ ఆత్మ అమిత్ షాను ఆవహించిందని అందుకే తనపై ఢిల్లీలో కేసు పెట్టారని ఆయన మండిపడ్డారు. అమిత్ షా ఢిల్లీ నుంచి కాంగ్రెస్ భవన్ కు పోలీసులను పంపారని రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీల పక్షాన నిలబడితే గుజరాత్ పెత్తందారులు, ఢిల్లీ సుల్తాన్ లు కేసు పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కార్యకర్తలు అండగా నిలబడితే ఢిల్లీ అయినా గుజరాత్ అయినా భయపడే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర సంస్థలు అయిన ఈడీ, ఇన్కమ్ టాక్స్ లతో దాడులు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ పౌరుషం ఎవరి ముందు తల వంచేలా చేయబోదని అమిత్ షాను ఉద్దేశించి అన్నారు. ఢిల్లీ పోలీసులే కాదు, సరిహద్దుల సైన్యాన్ని దింపినా తెలంగాణకు ఎట్లా వస్తారో చూస్తానని రేవంత్ రెడ్డి సవాలు విసిరారు. దేశంలో జరగబోయే ఎన్నికలు ఫైనల్స్ అని కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. నిజాం విముక్తి నుంచి తెచ్చుకున్న తెలంగాణ

6లో

## పదోతరగతి ఫలితాల్లో
# బాలికలదేపై చేయి

- ఫలితాల్లో 91.31 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాల్లో నిర్మల్ టాప్, వికారాబాద్ లాస్ట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పదోతరగతి పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 30న విడుదలయ్యాయి. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రూల్ నెంబరు లేదా హాల్‌టికెట్ వివరాలు నమోదుచేసి మార్కుల మెమో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటర్ ప్రవేశాల సమయంలో ఈ షార్ట్ మెమోలు ఉపయోగపడతాయి. ఒరిజినల్ మెమోలను త్వరలోనే సంబంధిత పాఠశాలలకు చేరవేయనున్నారు. ఈసారి ఫలితాల్లో మొత్తం 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈసారి కూడా బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణులు కాగా, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 3927 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 6 పాఠశాలల్లో జీరో ఉత్తీర్ణత నమోదైంది. సున్నా ఫలితాలు వచ్చిన పాఠశాలలన్నీ ప్రైవేటు స్కూల్స్ కావడం గమనార్హం. ఫలితాల్లో 99.09 శాతంతో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా, 98.65 శాతం ఉత్తీర్ణతతో

6లో

# కూటమి మేనిఫెస్టో విడుదల

- చంద్రబాబు నివాసంలో మేనిఫెస్టో విడుదల కార్యక్రమం
- హాజరైన పవన్ కల్యాణ్, బీజేపీ నేత సిద్ధార్థ్ నాథ్ సింగ్
- సూపర్ సిక్స్‌కు తోడు మరికొన్ని కీలక హామీలు
- మహిళలు, రైతులు, నిరుద్యోగులకు పెద్ద పీట



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ (ఎన్డీఏ) కూటమి మేనిఫెస్టోను విడుదల చేసింది. ఉండవల్లిలో తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు 2024 ఏప్రిల్ 30న మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లోకి వెళుతున్న ఎన్డీఏ కూటమి మరికొన్ని హామీలతో ఈ మేనిఫెస్టోను తయారు చేసింది. పలు కీలకమైన హామీలతో టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి మేనిఫెస్టో 2024ను రూపొందించారు. ప్రధానంగా ఈ మేనిఫెస్టోలో పింఛన్లు, మహిళలకు పథకాలపై ఫోకస్ పెట్టారు.

#### మెగా డీఎస్సీపై మొదటి సంతకం

- సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు (2024 ఏప్రిల్ నుంచే వర్తింపు)
- ఏడాదికి మూడు

6లో

# తెలంగాణలో డబుల్ ఆర్ ట్యాక్స్

### - రాజ్యాంగంపై మోడీ సంచలన వ్యాఖ్యలు

- బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందన్న కాంగ్రెస్‌కు మోదీ కౌంటర్
- తాను బతికున్నంత వరకు దళితులు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లు కాపాడుతానని హామీ
- తాను ఉన్నంత వరకు ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చేది లేదన్న ప్రధాని
- కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం
- కాంగ్రెస్ మొదటి నుంచి రాజ్యాంగాన్ని, అంబేడ్కర్‌ను అవమానిస్తోందని విమర్శ



**జహీరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జహీరాబాద్‌లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ ట్రిపుల్ ఆర్ లాంటి సూపర్ హిట్ సినిమా ఇస్తే తెలంగాణకు కాంగ్రెస్ డబుల్ ఆర్ ట్యాక్ ఇచ్చిందని ఎద్దేవా చేశారు. డబుల్ ఆర్ ఎవరో మీకు అర్థమయ్యే ఉంటుంది. తెలంగాణలో కాంగ్రెస్ డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోంది. వ్యాపారవేత్తలు డబుల్ ఆర్ ట్యాక్స్ కట్టాల్సి వస్తోంది. డబుల్ ట్యాక్సుతో ప్రజలు విసిగిపోయారు. డబుల్ ఆర్ ట్యాక్సు సొమ్ము ఢిల్లీకి వెళుతోంది. డబుల్ ఆర్ ట్యాక్సుకు షాక్ ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో మరింత పతనమవుతుంది. ఈ డబుల్ ఆర్ ట్యాక్సుపై

6లో

## మోదీ బొమ్మ
# ఎందుకు లేదంటే.?

### - టీడీపీ కూటమి మేనిఫెస్టో పై సీఎం జగన్

- అన్నమయ్య జిల్లా కలికిరిలో సీఎం జగన్ ఎన్నికల సభ
- చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో మోసపూరితం అని విమర్శలు
- ఆ విషయం బీజేపీకి అర్థమై మేనిఫెస్టోపై మోదీ ఫొటో వద్దన్నారని వ్యాఖ్య

6లో



# సైకో పాలన పోయి కూటమి పాలన రావాలి

### - ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులకూ ప్రభుత్వ పథకాలు అందిస్తాం



**ఏలూరు (ప్రశ్న న్యూస్)** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సైకో పాలన పోయి కూటమి పాలన రావాలని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా దెందులూరులో మంగళవారం నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను హత్య చేసిన వైసీపీ గూండాలకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. జిల్లాల వారీగా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు చేస్తామని ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే, సుప్రీంకోర్టు తీర్పు

6లో

## తెలంగాణలో
# తీవ్ర వడగాలులు

### - హైదరాబాద్‌కు ఆరెంజ్ అలర్ట్

6లో



## రేవంత్ డబుల్ ఆర్ టాక్స్ వసూలు చేస్తుంటే
# మీరేం చేస్తున్నారు

### - ప్రధాని మోదీకి కేటీఆర్ కౌంటర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రధాని మోదీ బీజేపీ జహీరాబాద్ సభలో చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని మోదీ ఆరోపణ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేటీఆర్ దీటైన కౌంటర్ వేశారు. ఎక్స్ ద్వారా కేటీఆర్ సుదీర్ఘ ప్రశ్నలు వేశారు. "ఛోటా భాయ్ అక్రమంగా "డబుల్ - ఆర్" టాక్స్ వసూలు చేస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న మీరేం చేస్తున్నారు? మీ రాజకీయ ప్రత్యర్థులపై.. కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారు మరి ఛోటా భాయ్ నిర్వాకాన్ని మాత్రం ఎందుకు క్షమిస్తున్నారు?

6లో

## కాంగ్రెస్ గెలుపు కోసంకొత్తూరు మండలంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న కేశంపేట "జేజమ్మ"

**కొత్తూరు మండల ఎన్నికల ఇన్చార్జిగా కేశంపేట "జేజమ్మ"**

**వంశీ చందర్ రెడ్డి గెలుపే లక్ష్యం మండుటెండలు సైతం**

**లెక్కచేయకుండా ప్రచార పర్వం**

**ఊరూరా ప్రజల నీరాజనం... గడపగడపకు పథకాల ప్రచారం**



కొత్తూరు (ప్రశ్న న్యూస్) త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా కొత్తూరు మండలం ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కేశంపేట లి"జేజమ్మ"లి(జడ్పీటిసి తాండ్ర విశాల (శ్రావణ్ రెడ్డి) మండుటెండల్లో సైతం మంగళవారం కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లాపూర్, మల్లాపూర్ తాండ, మక్తగూడ, గూడూర్ గ్రామాలలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని గెలిపించుకొనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆమెకు ప్రజలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘు తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల స్థలంలో ట్రాన్స్ పామ్

**ప్రవేట్ స్కూల్ కోసమేనా.?**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ కేంద్రంలోని 15వ వార్డులో గల శంకులపల్లె ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల పక్కనే ఇటీవల విద్యుత్ శాఖ వారు పక్కనే ఉన్న ట్రాన్స్ఫారంను అమర్చుటకు గద్ద నిర్మించారు ఓ ప్రైవేట్ పాఠశాల కు చెందిన వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని దీనిని తొలగించి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మరుగుదొడ్ల దగ్గర అమర్చుటకు ప్రయత్నించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది ముందే ప్రైమరీ స్కూల్ విద్యార్థుల మరుగుదొడ్ల పక్కన పెట్టాలని చూస్తున్న ట్రాన్స్ఫర్ పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలో ఉన్నారు ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ములుగు (ప్రశ్న న్యూస్)** ములుగు మండలం బరిగలోనిపల్లి గ్రామానికి చెందిన బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కాయిత మొగిలి,కాయిత రాజురానబోయిన నారాయణ స్వామి,మాజీ ఉప సర్పంచులుకాయిత రాజయ్య,వైనాల రమేష్,పులి భద్రయ్య చిలుక సురేష్ లతో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదల కోసం పోట్లాడే రాహుల్ గాంధీ బడ వ్యాపారులకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీ కి మధ్య జరుగుతున్న ఎన్నికలు లక్షల కోట్ల రూపాయలు పేదల దగ్గర పన్నుల పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిన మోడీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని రాహుల్ గాంధీకావాలను కుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమన్నారు. కావున ప్రజలు ప్రజాస్వామిక వాదులు యువకులు విద్యార్థులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి ఓటు వేసి రాహుల్ గాంధీ కి తోడుగా పార్లమెంట్ కు పంపాలి అని సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల దృశ్య పగడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు



**ములుగు (ప్రశ్న న్యూస్)**ములుగు జిల్లా ఎటునాగర%శీ% మండలం.లోని చిన్నబోయిన పల్లి గ్రామంలో వెళ్తున్న వాహనాల తనిఖీలు.నిర్వహిస్తున్న. ఎటునాగారం సిఐ. రాజు ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల దృశ్య. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీల నిర్వహణ.పక్కనే ఉన్న. చతిస్గడ్ రాష్ట్రంలో మావోయిస్టు పోలీసుల మధ్య ఎదురు కాల్పులు జరగగా. ములుగు జిల్లా చతిస్గడ్ సరిహద్దుకు అనుకొని ఉండడంతో అలర్ట్ అయిన ములుగు జిల్లా ఏటూర్ నాగారం పోలీసులు.

## ప్రతిపక్షాల కుట్రను పై ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క



ములుగు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా ఏర్పాటు పోరాటంలో నాడు రేవంత్ రెడ్డి మద్దతుగా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేవలం రెండు రోజుల ముందు తమ యొక్క స్వలాభం కోసం ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్. మల్లంపల్లి మండలం గా ప్రకటించినప్పటికీ ఏటువంటి జీవో గాని గెజిట్ గాని లేకుండా కేవలం సభలకే పరిమితం చేసిన గత ప్రభుత్వం. నేడు. ఎన్నికల్లో లబ్ధి పొందాలని. ములుగు జిల్లా పోతుందని. తప్పుడు ప్రచారం చేస్తున్నారని. అలాంటి ప్రచారాలు నమ్మవద్దని ప్రజలను కోరారు.రానున్న రోజుల్లో ప్రజల సౌకర్యార్థం ములుగు జిల్లా అభివృద్ధి నూతన రెవెన్యూ డివిజన్ గా ఏటూరు నాగారం నూతన మండలంలో మల్లంపల్లిని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఈ బాధ్యతలో ప్రభుత్వం కూడా కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్ (ప్రశ్న న్యూస్) హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లోని సాయిరాం కాన్వెంట్ స్కూల్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించగా, వడ్ల క్షేత్ర రూల్ నెంబర్ 2421130132, గాజుల భావన 2421139770, పాఠశాలలో 10/10 జీపీఏ, మరియు 9.7,9.5, జీపిఏ సాధించిన విద్యార్థులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో మెడిసిన్ చదువుకోవాలనుకుంటే తప్పనిసరిగా నేను సాయం చేస్తానని, ఐదు సంవత్సరాల మెడిసిన్ ఫీజు నేనే కడతానని, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విద్యార్థులకు మాటిచ్చారు. ఈ సందర్భంగా సాయిరాం కాన్వెంట్ స్కూల్ చైర్మన్ బుచ్చిరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేశారని, కష్టపడి విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషిస్తారని, ఈ సందర్భంగా ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సాయిరాం రెడ్డి, ఇంచార్జ్ మానసా రెడ్డి, యాకూబ్, బీఆర్ఎస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి గడ్డ మీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే: ఎం.డి.రఫీక్



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్ )మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం సాధిస్తుందని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానని రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.రఫీక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకే సిలిండర్, ఉచిత కరెంటు,మహిళలకు వడ్డీ లేని రుణాల వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. త్వరలోనే రైతు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే,గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడ్డ విధంగానే మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, ప్రతి కార్యకర్త కష్టపడి మల్కాజ్గిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని, బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడే మాటలు తెలంగాణ ప్రజలు వినరని అందుకే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని ఈ సందర్భంగా రఫిక్ అన్నారు.

## తల్లిదండ్రుల మాటలు విద్యార్థులు వినాలి, వారి ఆశయాలను నెరవేర్చాలి: డైరెక్టర్ కబీర్




ఉప్పల్ (ప్రశ్న న్యూస్)రామంతపూర్ లోని గణేష్ నగర్ లో వైష్ణవి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాలలో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కబీర్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య విద్యార్థులతో అసామాన్య ఫలితాలను సాధించి పాఠశాలలో డి.రషీదా, తనీషా అగర్వాల్,10/10 జీపిఏ విద్యార్థులు సాధించారని, అంతేకాక 9.8 ఐదుగురు విద్యార్థులు సాధించడమే కాక 18 మంది విద్యార్థులు 9.0.జీపిఏ సాధించారని, ఉత్తీర్ణత పొందిన విద్యార్థులను మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల మాటలు వినాలని, వారు కలలు కన్న కలలు నెరవేర్చాలని,విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేసిన ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

## ఢిల్లీ లో తెలంగాణ గొంతు వినపడాలంటే రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలి: ఎం.డి.ముస్తాక్



ఉప్పల్ మీ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకై ఇంటింటి ప్రచారంలో భాగంగా రామంతపూర్ డివిజన్ లో ని ఆనంద్ నగర్, ఓల్డ్ రామంతపూర్, రామ్ శంకర్ నగర్, శ్రీనగర్ కాలనీలో, పాదయాత్ర నిర్వహించారు.ఈ పాదయాత్రలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించవలసిందిగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ముస్తాక్ మాట్లాడుతూ జనం అడుగడుగునా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు నీరాజనం పడుతున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు బడుగు బలహీన వర్గాలను, అందరిని ఆదుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, తెలంగాణ గొంతు ఢిల్లీలో వినపడాలి అంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఈ సందర్భంగా ముస్తాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు బాబు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం.డి.ముస్తాక్, జాంగిర్, మహేందర్ ముదిరాజ్, దయాకర్ రెడ్డి,చాన్ పాషా, కుతుబ్భాయి , ఆవేద్ భాయ్, ఆపిల్ శీను,లింగం, ఆనంద్ యాదవ్, టోనీ, వెంకటేష్, రఘువీర్ రెడ్డి , సర్వ ప్రేమ్, రాజు ,కిషన్ , ధనరాజ్, సిద్ధిక్, రవి , మహిళా నాయకురాలు పద్మ, లక్ష్మీ, సరిత, సుశీల, స్వర్ణలత, వసంత, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆటో కార్మికులు

**ఓడించాలి:కత్తి వెంకన్న గౌడ్**



**ములుగు (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రైవేట్ వాహనాలు ఆటో టాటాఏ సిలు నడుపుకుంటున్న ప్రైవేట్ వాహనాలు దారుల పరిస్థితి అగమ్య గోచరం గా మారింది ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తున్న సంగతి అందరికి తెలిసిందే ఈ వసతి మూలంగా ప్రైవేట్ వాహనాలు దారులు గిరాకీ లేక ఖర్చులు ఏల్లక కిస్తీలు కట్టలేక తల్లీ తండ్రులను. భార్యాపిల్లలను.పోసించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు ఒక దశలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అంటూ మాయ మాటలు చెప్పడాన్ని సహించలేకపోతున్నాం ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ వాహనాల డ్రైవర్ల కు ప్రాధాన్యత ఇస్తూ జీవన భృతిని ప్రతినెలా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి మాయ మాటలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం తెలంగాణ. ప్రభుత్వంచేస్తే ఆటో డ్రైవర్లు ఓనర్లు.ఏకమై కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి తగిన గుణ పాఠం చెప్తామని అని సామాజిక కార్మిక వేదిక ములుగు.జిల్లా అధ్యక్షులు కత్తి వెంకన్న గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రవి బాబురావు భద్రయ్య మేకల మహేందర్ శోభన్ సందీప్ సంపత్ బండారి రాజు ప్రశాంత్. అశోక్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కొనసాగించేందుకు వైసిపిని ఆదరించండి: కిలివేటి సంజీవయ్యను గెలిపించండి

**- నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి**

**- వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ )** రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి, సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను గెలిపించాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ అన్నారు. మంగళవారం నాయుడుపేట మండలంలోని పూడేరు పంచాయతీలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతిగడపకు వెళ్లి ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పూడేరు పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సంజీవయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి పథకాల అమలతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మే నెల 13వ తేదీ జరిగిన ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థి కెలివేటి సంజీవయ్య,అభ్యర్థి మద్దెల గురుమూర్తిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు తీసుకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.ప్రతిపక్షాల ప్రలోభాలకు గురికాకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూడేరు సర్పంచ్ శాంతమ్మ, మాజీ సర్పంచ్ భూపయ్య, సచివాలయ కన్వీనర్ బాలసుబ్రమణ్యం, వైసిపి నాయకులు దొరస్వామి, రాజా ఆదిశేషు, చంద్రబాబు, సుబ్రహ్మణ్యం,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# సున్నితమైన అంశాలతో రెచ్చగొడుతున్న నేతలు

దేశంలో రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపిలపై ప్రజల్లో వాడీ వేడి చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజ్యాంగాన్ని సమూలంగా మార్చడం ద్వారా దేశాన్ని రిజర్వేషన్ల రహిత దేశంగా చేయాలనేదే బిజెపి లక్ష్యమని ఆరోపించిన విషయంలో తెలిసిందే. దీనితో పా టు 2025 నాటికి ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి వందేళ్లవుతుందని, అప్పటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేష న్లు రద్దు చేయాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని సంచల న వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడి చేయడానికి కుట్ర చేస్తోందని మండిపడ్డారు. 400సీట్లు సాధించడం ద్వారా రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడిచేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల క్షేత్రంగా దేశ మూలవాసులైన ఎస్సి, ఎస్‌టి, ఒబిసిలపై సర్జికల్ స్ట్రైక్ చేయాలని నిర్ణయించారని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రధాని మోదీ, అమిత్‌షా ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించా రు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకు రారనీ, రిజర్వేషన్లు రద్దు చేస్తే, హైందవులంతా ఒకటే అనే భావన కలుగుతుందని ఆ పార్టీ భావిస్తోందన్నారు. ఇవాళ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడారు.సార్వత్రిక ఎన్నికల కు మరో రెండు వారాలే గడువు ఉండటంతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు రోజుకో సున్నితమైన అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రజల్లో తీవ్ర చర్చ లేపుతున్నాయి. ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతూ ఓటర్లను ఆకర్షించే ప్ర యత్నం చేస్తున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభు త్వం ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ వంటి అం శాలను బిఆర్‌ఎస్ లేవనెత్తడంతోపాటు రుణమాఫీపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లు చేసుకున్నారు. తాజాగా రిజర్వేషన్లు రద్దు అంశాన్ని కాం గ్రెస్ తెరపైకి తీసుకువచ్చింది. రిజర్వేషన్ల రద్దు అం శాన్ని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా పరిగణించి కౌం టర్ ఇస్తున్నారు. ఇదే సమయంలో మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హైదరాబాద్ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి కీలక వ్యాఖ్యలు చేశా రు. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాకుండా, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం కాకుండా అడ్డుకునే శక్తి బిఆర్‌ఎస్ పార్టీకి మాత్రమే ఉందదని సంచలనం వ్యాఖ్యానించారు. ఇలా ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన రోజుకో సున్నితమైన అంశంతో రాష్ట్ర రాజకీయాలు వేడుకుతున్నాయి.ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కలిసి రిజర్వేష న్లు తీసేయాలని కుట్రలు చేస్తున్నాయని హస్తం పా ర్టీ నాయకులు ఆరోపిస్తున్న తరుణంలో ఆర్‌ఎస్‌ఎస్ చీ ఫ్ మోహన్ భగవత్ స్పందించారు. తమపై జరుగుతు న్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. అవసరం ఉన్నంత వరకు రిజర్వేషన్లు కొనసాగించాల్సిందేనన్నారు.ఈ నేపథ్యంలో బిజెపి ఎన్నికల్లో గెలిస్తే రిజర్వేషన్లు తొలిగిస్తుందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) సంస్థ చీఫ్ మోహన్ భగవత్ స్పందించారు. హస్తం పార్టీ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వేళ తమపై తప్పుడు సమాచారాన్ని వైరల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐ ఉపయోగించి తప్పుడు వీడియోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. సమాజంలో భేదభావాలు పోయే వరకు రిజర్వేషన్లు ఉండాల్సిందేనని అభిప్రాయపడ్డారు. సమాజంలో వివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచి కోసమే ఉపయోగించాలని హితవు పలికారు.లోక్‌సభ ఎన్నికల వేళ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని, హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాకుండా అడ్డుకోగలుతామని, డీలిమిటేషన్‌లో రాష్ట్రానికి అన్యాయం జరగకుండా అడ్డుకునే శక్తి బిఆర్‌ఎస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. 12 స్థానాల్లో గెలిపిస్తే.. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం కాకుండా, బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకోగలగుతామని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసే అరాచకాలను అడ్డుకోవాలంటే.. బిఆర్‌ఎస్ పార్టీ 12 స్థానాల్లో విజయం సాధించాలని అన్నారు.ఎండాకాలంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లతో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఒక్కసారిగా వేడెక్కింది. రైతు రుణమాఫీపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్య సవాళ్లు- ప్రతిసవాళ్లు మంటలు రేపుతున్నాయి. మాజీ మంత్రి హరీశ్‌రావు, సిఎం రేవంత్ రెడ్డి మధ్య రుణమాఫీకి సంబంధించిన మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామన్న సిఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై బిఆర్‌ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన సవాల్ మాటల యుద్ధానికి దారి తీసింది.

ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని, చేయకపోతే రేవంత్ రెడ్డి సిఎం పదవికి రాజీనామా చేస్తారా అంటూ ఇటీవల హరీశ్ రావు గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి మరోసారి సవాల్ చేశారు. హరీశ్‌రావు అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని పేర్కొంటూ హస్తం పార్టీ నేతలు పసుపు నీళ్లతో అమరవీరుల స్థూపాన్ని శుద్ధి చేశారు. బిఆర్‌ఎస్ నాయకులు అమరవీరులకు నివాళు లర్పిస్తూ చల్లిన పూలను కాంగ్రెస్ నేతలు చిందరవందరగా ఊడ్చారు.

## శ్రామికుల జీవితాల్లో పెనుమార్పులకు

# శ్రీకారం చుట్టిన శుభదినమే మే డే




కార్మిక ఉద్యమం చేసిన పోరాటాలతో బానిసత్వం, వెట్టిచారికికి వ్యతిరేకంగా, శ్రమదోపిడీని ఎదురిస్తు కార్మిక లోకం కీలక హక్కులు సాధించుకున్న రోజును మేడే గా జరుపుకుంటారు. శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనం, రోజుకు 8 గంటల పని హక్కును కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు(మే. 1)ను ప్రపంచ కార్మిక దినోత్సవంగా మన దేశంతో పాటు వందలాది దేశాలు ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నాయి. పోరాటాలతో సాధించుకున్న ఫలితాలను స్మరించుకోవడమే మేడే ప్రత్యేకత. ఎందరో మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారనే దానికి నిదర్శనమే మేడే. కార్మిక దినోత్సవం ఒక గొప్ప చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగును అందించారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న తరుణంలో మేము మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లను కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటాలు చేసి ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి ఇంకా ఎనిమిది గంటలు రిక్రియేషన్ అనేవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్న ఫలితాలే. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు. యాంత్రిక యుగం రాక ముందు బానిస బతుకులకు బందీలైన కార్మికులు గంటలకొద్దీ పనిచేసే వారు. అయితే మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏ విధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. కానీ భారతదేశంలో చికాగో కంటే ముందే, కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటి వరకు ఆ రైల్వే కార్మికులు10 గంటలు పనిచేసే వారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలక వర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పని చేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేక పోయింది. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటి నుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది. కానీ అన్ని రంగాలలో అసంఘటిత కార్మిక వర్గం వచ్చింది. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మిక వర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. నేడు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. అమెరికాలో వున్న కంపెనీలలో ప్రజాచైతన్యం ఉంది. కావున కార్మిక చట్టాలు అమలుకాని ఇండియాలో కంపెనీలు పెట్టి కార్మికులతో 10 - 12 గంటలు పనిచేయిస్తున్నారు. రాత్రుళ్లు ఆడపిల్లలకు భద్రత లేకుండా ఇళ్ళకు పంపించడంతో నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది.

### శ్రమదోపిడికి కారణం పెట్టుబడిదారీ వ్యవస్తే

పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంత వరకు శ్రమదోపిడీ, ఎక్కువ పని చేయించుకోవడం సర్వసాధారణం. కావున కార్మికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా అన్ని రంగంలో కార్మిక చట్టాల అమలుకై పోరాటాలు చేయడం ఎంతో అవసరం ఉంది. కాని విదేశీ పెట్టుబడులకు దాసోహం అన్న మన పాలకులు కార్మిక చట్టాలను అమలు చేయబోమని బహుళజాతి కంపెనీలకు హామీలిస్తు దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటిత రంగంలో అయితే సరేసరి. ప్రస్తుతం అమలవుచున్న ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేక పోవడం గమనార్హం. ప్రస్తుతం ప్రభుత్వ రంగ వ్యవస్థలో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైన్నారు. అంతే కాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వారిచే 10 -12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది. కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. గతంలో పాఠశాలలు10 నుండి 14గంటల పనిచేసేవి. అయితే విద్యార్థులను ఆరు గంటల కంటే ఎక్కువ సమయం చదివించవద్దని విద్యావేత్తలు, పరిశోధకులు హెచ్చరిస్తున్నను సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పాఠశాలలు పెడచెవిన పెడుతు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.

ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా నేటికి అమలుకు నోచుకోవడంలేదు. 1886లో ఆరంభమైన ఈ ఉద్యమం వందేళ్ళ పండగ జరుపుకుంది. ప్రపంచంలో ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. అయితే మార్కెట్ శక్తులు మళ్ళీ పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తు ఈ మేడే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, వంటి వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచ శాంతిని కాక ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే. నేడు కార్మికల హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉదృతం చేసి ఆయావ్యవస్థలను స్తంభింపచేసి కార్మిక ప్రభంజనాన్ని ప్రభుత్వానికి తెలిసే విధంగా పోరాడితేనే కార్మికలోకం మనుగడ సాద్యమవుతుందని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.



- : కార్మిక దినోత్సవ విప్లవాభివందనాలతో : -

రవికుమార్ సంతోజు

బడంగ్ పేట్

## కలంపై కులం దాడి

# కవులపై దాడి సిగ్గుచేటు

కవి ఒకరకంగా చెప్పాలంటే ఈ పదానికి అర్థం చెప్పడం సాధ్యం కాదేమో... కవి మనస్సుకు నచ్చిన దానికి గురించి భావయుక్తంగా వివరణ ఇచ్చేవాడు. కవి తన కవిత ద్వారా జీవితం విలువలను తెలుపగలడు. జీవినాన్ని మార్చగలడు. ప్రభుత్వాన్ని ప్రశ్నించగలడు. కవి తన కవిత ద్వారా స్వర్గాలను చూపిస్తాడు. కవి తన కవిత ద్వార నరకాన్ని చూపిస్తాడు. నిజాన్ని చూపిస్తాడు. కవి రాసిన కవితలు రచయితలు రాసిన రాతలు ఆంగ్లేయులను సైతం ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీల్లు తాగించాయి.. స్వాతంత్ర్య యుద్ధంలో ఎన్నో కవితా అక్షరాల యుద్ధం చేశాయి.. అంతే కాదు తెలంగాణలో పోరాటంలో కూడా కవిత భాగం పంచుకుంది. కుక్కపిల్లా.. సబ్బుబిళ్ళా.. అగ్గిపుల్లా.. కాదేదీ కవితకనర్హం" అని శ్రీశ్రీ చెప్పాకానే చెప్పారు. అలాంటిది కవి రాసే కవితలపై కులోన్మాదులు మతోన్మాదులు దాడులు దిగడం సిగ్గుచేటు సమాజం ఎటు పోతుందో ఏమైంతుందో.. అర్థం కావడం లేదు. నాడు తెలుగు వీర లేవరా దీక్ష భూమి సాగరా అంటూ అల్లూరి పాటలు దేశాన్ని ఉగ్రుతలూగించాయి. పోడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా వీర తెలంగాణమా అని ప్రజానౌక గద్దర్ రాసిన పాగ యావత్ తెలంగాణని ఒకతాటిపైకి తెచ్చి ఉస్మానియాలో ఉద్యమమం మొదలు పెట్టింది. అలాంటి కవిత్వానికి నేడు కులం కాట్లు వేస్తోంది. ఇన్నాళ్లు ప్రేమికులపై... బడుగుబలహీన వర్గాలపై దాడులు చేసిన కులోన్మాదులు.. మతోన్మాదులు నేడు కవి కలంపై దాడి చేస్తున్నాయి.. కత్తికన్న కలం గొప్ప అన్న మాటను మరిచి కులమతాల చిచ్చులో మంటలు రేపుతున్నారు. నిజంగా మతం మీద కులం మీద ప్రేమ ఉంటే సమయం వృద్ధా చేయకుండా మతం స్థానంలో దేవున్ని పెట్టి పూజించూ.. కులం స్థానంలో మనిషిని పెట్టి గౌరవించు ఏ మతంలో ఉంది. ఏ గ్రంథంలో ఉంది మతాన్ని ప్రేరేపించాలి అంటే ఇంకో మతాన్ని చంపాలని.. మతం మత్తులో మునిగి తేలుతున్న మతోన్మాదులకు ఎక్కడ పడితే అక్కడ మతం పేరుతో దాడులు చేసే వారిని శిక్షించాలి.. మంగళవారం హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయం లో కవులు రచయితలపై ఏబీవీపీ గుండాలు దాడిని ఖండిస్తూ..



కవిరత్నా అమీనా కలందర్

జర్నలిస్టు. జైభారత్ సేవా సమితి అద్యక్షురాలు

## ఇవి తరచుగా తింటే ప్లేట్‌లెట్స్ కౌంట్ పెరుగుతుంది! అంతేకాదు..

పాలకూర, బచ్చలికూర వంటి ఆకుకూరలు, దానిమ్మ పండ్లు, డ్రై ఫ్రూట్స్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మీకోసం..
పాలకూర, బచ్చలి కూర తింటే పాలకూర, బచ్చలికూర లాంటి ఆకు కూరలు మీ కంటి చూపును మెరుగుపరుస్తాయి. పాలకూరలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్లు కంటి సమస్యలపై పోరాడటంతో ప్రముఖపాత్ర పోషిస్తాయి. ఆకుకూరలు.. మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం లాంటి సమస్యల నుంచి రక్షించి కార్నియాను ఆరోగ్యంగా ఉంచుతాయి.

### దానిమ్మ

దానిమ్మ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రక్తహీనతతో బాధపడేవారిని దానిమ్మ తినమని సలహా ఇస్తారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ రోగ నిరోధక శక్తికి పెంచుతాయి.

అంతేనా దానిమ్మని రెగ్యులర్‌గా తింటే ప్లేట్‌లెట్స్ కౌంట్ పెరుగుతుందని ఓ పరిశోధనలో తేలింది. కాబట్టి ప్లేట్‌లెట్స్‌ని పెంచుకునేందుకు దానిమ్మ బాగా ఉపయోగపడుతుంది.



### డ్రై ఫ్రూట్స్

డ్రై ఫ్రూట్స్... శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతోపాటు కంటిచూపును మెరుగు పర్చి నేత్ర సంబంధ సమస్యలను దూరం చేస్తాయి. వీటి లో విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి.

## మార్నింగ్ వాకర్స్ ను కలుస్తూ

# కేఎస్సార్ ఎన్నికల ప్రచారం



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో గల అంబీర్ చెరువు వద్ద, 191 ఎన్టీఆర్ నగర్ పార్కు ప్రాంతాల్లో మార్నింగ్ వాకర్స్ ను మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వాకర్స్ ను కోరారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పట్నం సునీతను మనం గెలిపించుకోవాలని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి కోరుతూ కార్యకర్తలతో కలిసి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా వాకర్స్, స్థానికుల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## దేశం కోసం ప్రాణాలిచ్చింది

# ఇందిరా గాంధీ కుటుంబం

**- గుడులపై రాజకీయం?**

**- ఆర్టీసీని అమ్ముకున్న చైర్మన్ కు ఓట్లేద్దామా?**



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా రూరల్ లో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తరఫున ప్రచారం చేయడం జరిగింది. దేశం కోసం ప్రాణాలిచ్చిన కుటుంబం ఇందిరా గాంధీ కుటుంబం రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి ని చేసుకుందాం అంటే జీవన్ రెడ్డిని గెలిపిస్తేనే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడు. బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన సాగించి జనరంజకంగా లేకపోవడం వల్లనే బాజిరెడ్డి గోవర్ధన్ ఓడించారు గుడులు అనేటివి మనకు ఉన్నవి గుడులపై రాజకీయం చేయొద్దని ఆయన అన్నారు. ఎన్నికలు జరిగిన తర్వాత అభివృద్ధి ఫలాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి రెడ్డి, ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకులు ఆర్మూర్ చిన్న బాలరాజు, మనోహర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోలెం దాసు, పుప్పాల సుభాష్, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, జే సి బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ టెన్త్ విద్యార్థులు విజయ దుందుభి




ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లోని మోడల్ స్కూల్ టెన్త్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ముందుగా ధర్పల్లి మోడల్ స్కూల్లో టెన్త్ క్లాస్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన వారిని ఎమ్మెల్యే చేతుల మీద సన్మానించారు. వీరి ఉత్తమ మార్కులకు కారణమైన మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్ర సాహెబ్ ను అభినందించారు.ఎస్ ఎస్ సి వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ఆదర్శ పాఠశాల ధర్పల్లి విద్యార్థులు 99% ఉత్తీర్ణత సాధించారు.అయిదుగురు(5) విద్యార్థులు 10 జి పి ఎ సాధించారు, అలాగే 9.0 కన్న ఎక్కువ జి పి ఎ 29 మంది విద్యార్థులు సాధించారని ప్రిన్సిపాల్ రాజేంద్రసాహెబ్ తెలిపారు.10 జి పి ఎ సాదించిన మెగావత్ పల్లవి, సబావత్ అంకిత, పద్మ అక్షయ, లోలం మేఘన, చాట్ల చందన , ఇతర విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని పి టి ఎ సభ్యులు తదితరులు అభినందించారు.

# క్లారిటీ లేనిఆరు గ్యారెంటీలు

**వాగ్దానాలతో.ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిఆర్ఎస్వి.యువ నాయకుడు.దుర్గం రాజ్ కుమార్**



ములుగు (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా. కన్నయ్య గూడెం మండలకేంద్రంలో.మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ వి. యువ నాయకుడు దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మీరు ప్రభుత్వం మీ క కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వ వచ్చాక వెంటనే డిసెంబర్ 9వతేదీన రైతురుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పి ఇప్పుడు ఆగస్టు లో చేస్తానని చెప్పడం.లో హాస్యాస్పదం అని అన్నారు. ఈ ఆగస్టులో చేస్తావా వచ్చే ఆగస్టులో చేస్తావా అని నీకే క్లారిటీ లేదు . ప్రతి18సంవత్సరాలు నిండిన ప్రతిన్మ హిళకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తానని చెప్పా మర్చిపోయారా అలాగే ఆసరా. పెన్షన్ 4000 ఇస్తానని.చెప్పారు కదా.టుమారో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి. వచ్చి వంద రోజులకు పైగా అవుతుంది. కళ్యాణ లక్ష్మి కింద లక్ష గత ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తే మా ప్రభుత్వం వచ్చాక లక్ష రూపాయలు 10గ్రాంలు బంగారం ఇస్తానని. అన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని శపధం చేశారు ప్రతి ఆటో డ్రైవర్ కి 12000 ఏడాదికి ఇస్తానని చెప్పావు. మరణించిన జర్నలిస్టులకు కుటుంబాలకు రెండు లక్షలు ఇస్తానని చెప్పావు. తెలంగాణ ఉద్యమకారులకు 200 గజాల భూమి ఇంటి స్థలం ఇస్తా అని వాగ్దానం చేసి క్వింటాకి 500 రూపాయల బోనస్ ఇస్తానని నమ్మచూపి. ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఎన్ని మాయమాటలు చెబుతావు మాటలన్నీ ఉత్తమాటలే అని ప్రజలకు అర్థమైంది మీరు..ఎక్కడ సభ పెట్టిన ఇస్తా అని చెప్తున్నావ్ దేవుని మీద ఒట్టు. వేయడానికి కారణం ఏమిటి ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలు. గ్యారంటీ లేని మాటలే అని ప్రజలకు అర్థమైంది కదాప్రజలకు. కనీసం.ఇప్పుడైనా.చెప్పిన మాట ప్రకారం. ఆరు గ్యారెంటీలు అమలు చేయి లేని యెడల బి ఆర్ ఎస్ వి. ఆధ్వర్యంలో.ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

## సాహితీ లోకంలో కనీవినీ ఎరుగని రీతిలో

# ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం మాతృ వందనం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భవిష్యత్తు తరాల రచయిత్రులకు చక్కని బాటపరిచి, ఆదర్శంగా నిలిచిన సాహితీ బతుకమ్మలను విశ్వా విద్యాలయానికి పిలిచి సత్కరించుకోవటమే కాక 70 యేళ్ళు పైబడిన రచయిత్రుల షష్టి పూర్తి కళాలకు మాతృవందన పురస్కారం అందించే ఘన సత్కారం మాతృవందనము, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2022 లో 31- 2023 లో 32 మందిని గత రెండు సంవత్సరాలుగా సన్మానించుకోవటం జరిగింది. ఈ ఏడాది పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో మూడవ సంవత్సరం వేడుకలు , విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కళామందిరం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంవత్సరానికి గాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వా విద్యాలయం మరియు సీవాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో మాతృ వందనం స్వీకరిస్తున్న రచయిత్రులు 43 మంది. వీరితో కలిపితే మూడేళ్లలో వంద మంది సాహితీ మూర్తులను 'సా 'తో సన్మానించి గొప్ప చరిత్రను సృష్టించారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సీవాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో మాతృవందనం (వస్టిపూర్తి కళాలకు సత్కారం) సభాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు, ఉపాధ్యక్షులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, ముఖ్య అతిథి కవిత దర్యానిరావు, ఉపాధ్యక్షులు, ఆపహర్ లాల్ నెహ్రూ వాస్తుకళ మరియు లలిత కళల విశ్వవిద్యాలయం, విశిష్ట అతిథి డా కె. రజనీ ప్రియ, మేనేజర్, రాష్ట్రపతి నిలయం, బొలారం, గౌరవ అతిథి డా మామిడి హరికృష్ణ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఆత్మీయ అతిథి ఆచార్య భట్టు రమేష్, రిజిస్ట్రార్, తెలుగు విశ్వ విద్యాలయం, నిర్వహణ అయినంపూడి శ్రీలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్, చిత్రవాణి, పల్లమోతు నాగరాణి, వ్యవస్థాపకులు, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ ఈ మాతృనందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య తంగెడ కిషన్ రావు, ఉపాధ్యక్షులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం మాట్లాడుతూ, విశ్వ విద్యాలయంలో ప్రతి ఏడాది 70 పురస్కారాలు ఇస్తుంటామనీ తాను వచ్చాక అదనంగా ఈ మూడు ఏళ్లలో మాతృనందనం పేరుతో 70 ఏళ్ళ మహిళా సాహితీ మూర్తులను వందమందిని సత్కారించుకున్నామనీ, మాతృవందనంలో ఉన్న వంద పదానికి సార్థకత చేకూర్చామనీ సాహిత్యకారులు ఒక కాలానికి ప్రతీకలు, సమాజ దిశా నిర్దేశకులు, ఎక్కడికి వెళ్లినా ఈ కార్యక్రమం మీద విశేష స్పందన వస్తుందని అందరూ మెచ్చుకుంటూ ఉంటారనీ, ఈ ఏడాది సంగీతం లో విశేష ప్రతిభతో రచన చేసిన 100 ఏళ్ళ మాణిక్యాంబగారు దొరకటం వారిని సత్కరించుకోవటం విశ్వవిద్యాలయం చేసుకున్న అదృష్టమనీ, ఈ కార్యక్రమాన్ని ఎంతో నిబద్ధంగా, ప్రేమతో నిర్వహిస్తున్న మా చిత్రవాణి డిప్యూటీ డైరెక్టర్ అయినంపూడి శ్రీలక్ష్మిని అభినందించాలనీ, మాతృ వందనం విశ్వవిద్యాలయ చరిత్రలో ఒక కలికితురాయి లాంటి కార్యక్రమమనీ తెలియజేశారు. ఆచార్య భట్టు రమేష్, రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆవిర్భవించి దాదాపు 4. దశాబ్దాలు కావస్తుందనీ, కళాకారులను, రచయిత్రులను, రచయితలను ఎంపికచేసి సత్కరించటం మా వృత్తిలో ఒక భాగమనీ, కానీ ఈ మాతృవందనం కార్యక్రమం చేస్తుంటే వేదిక మీద ఆ సరస్వతిమూర్తులను చూస్తుంటే ఎంతో కన్నుల పండుగలా అనిపిస్తుందనీ, చిన్నప్పటినుండి చదువుకున్న పుస్తకాల రచయిత్రులు అలా ఒక్కసారిగా వచ్చి ఆశీర్వదిస్తున్నట్టుగా అనిపిస్తోందనీ, ఆర్థిక సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని రెండేళ్లుగా చేస్తున్న భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. మామిడి




హరికృష్ణకి, అలాగే ఈ ఏడాది నిర్వహిస్తున్న సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ రాణి నల్లమోతు ని అభినందించాలనీ, ఈ వయసులో కూడా రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్న సాహితీ మూర్తులకు నా నమస్కారాలని అన్నారు.డా. మామిడి హరికృష్ణ, సంచాలకులు భాషా సాంస్కృతిక శాఖ వారు మాట్లాడుతూ ఎన్నో కార్యక్రమాలు వృత్తి ధర్మంలో చేస్తుంటాం.. కానీ మనసుకు వచ్చేవి అందులో కొన్ని ఉంటాయి. ఈ మాతృవందనం చేస్తున్నప్పుడు నిజంగా మా అమ్మని సత్కరించుకున్నట్టు అనిపిస్తుంటుందనీ, తాను ఈ స్థాయిలో ఉండటానికి కారణం మా అమ్మ చిన్నప్పుడు వీరందరి రచనలు చెప్పటమే. ఇదొక గొప్ప కార్యక్రమం.న భూతో స భవిష్యత్ అన్నట్టుగా చేశారనీ తెలుగు విశ్వ విద్యాలయంతో కలిసి చాలా కార్యక్రమాలు చేసాము, కానీ ఈ కార్యక్రమం చేయడంలో చాలా సంతృప్తిని ఇచ్చిందని అభిప్రాయపడ్డారు. రాణి నల్లమోతు, వ్యవస్థాపకురాలు, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ మాట్లాడుతూ, గత ఏడాది ఈ కార్యక్రమానికి తాను రావటం జరిగిందనీ, పెద్దవాళ్ళ మొఖాల్లో వెలుగులు, మనవళ్లు, ముదిమనవళ్లతో రచయిత్రులు యూనివర్సిటీకి రావడం, అభిమాన రచయిత్రులు ఒకే వేదిక మీద చూడటం నాకు గొప్ప అనుభూతిని కలిగించింది. ఒక్క కార్యక్రమం ఇలాంటిది చేస్తే చాలు జీవితానికి అనుకున్నాననీ, ఈ ఏడాది చేయగలవా అని శ్రీలక్ష్మి అడగగానే నాకు ఎంతో ఆనందం అనిపించింది.

ఈ అవకాశం ఇచ్చిన కిషన్ రావు, భట్టు రమేష్ కి ధన్యవాదాలు తెలుగుపుకుంటున్నాననీ మా అమ్మ పేరుతో పెట్టిన సితాస్ చారిటబుల్ ట్రస్ట్ సార్థకం అయ్యిందనీ, సరస్వతి అమ్మవారి పూజ చేస్తున్నంత భక్తిగా ఈ వేడుక నిర్వహించామని అన్నారు. అయినంపూడి శ్రీలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్, చిత్రవాణి స్టూడియో మాట్లాడుతూ, మాతృవందనం కార్యక్రమం చేయడం కలలాగా ఉ స్నదనీ, వారి రచనలు చదువుతూ పెరిగాననీ, అక్షరయాన్ సంస్థ ద్వారా కొంతమందిని సత్కరించుకున్నప్పుడు ఎంతో గొప్ప ఆనందాన్ని పొందాననీ, విశ్వవిద్యాలయంలో చెయ్యాలి అనుకున్నప్పుడు ఉపాధ్యక్షులు కిషన్ రావు గారు ఎంతో గొప్ప మనసుతో ఎన్నో సూచనలు చేయడం వలన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యిందనీ, అలాగే, రిజిస్ట్రార్ భట్టు రమేష్ విద్యార్థులకు స్ఫూర్తి కలిగేలా వారి అనుభవాలు రికార్డు చేయించారనీ, మామిడి హరికృష్ణగారు, రాణి నల్లమోతుల హార్దిక సహకారం మరువలేని, ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందనీ, సహకరించిన తెలుగు విశ్వవిద్యాలయ సిబ్బందికి, అక్షరయాన్ సంస్థవారికి, సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్, భాషా సాంస్కృతిక శాఖ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ వందన సమర్పణ చేశారు.

### సత్కార గ్రహీతలు వీరే:

1. శత వసంత ప్రతిబింబ - తెన్నేటి మాణిక్యాంబ 2. విద్యాబోధనల వంటలేలు గౌరి తంగవేలు 3. జీవన కథా చిత్రాల దీవి బీనాదేవి 4. అక్షర మందార మకరంద ,అరవింద- 5.నవ కథా గానాభిలాషి -ఆకెళ్ళ విశాలాక్షి -6, ఉన్ముఖీకరించిన 7 వారాల అక్షర ఝఖరి -శ్రీలక్ష్మి ఉంగుటూరి 7. ఆధ్యాత్మిక రచనల సమాలోచన బుగ్గారపు సులోచన 8. విభిన్న సాహిత్య పూదోట -ఉమాదేవి ఆచంట- 9. సామాజిక ఇతివృత్తాలే కథలు గా చెక్కిన -ద్రోణం రాజు సుబ్బలక్ష్మి 10. సామాన్యుల కథల దీవి డి సుజాత దేవి-11, వివిధ రంగాల మెని మలుపు -శోభారావు కేతవరపు 12. ఆధ్యాత్మిక భౌతిక శాస్త్రాల ధీర డా. విజయలక్ష్మి ధార 13, ఉత్తమ కథల సాహిత్యలక్ష్మి -కే వరలక్ష్మి - 14. మన్నికైన రచనల ముదిత -మన్నె లలిత 15. సాహితీ హృదయ భాషి-లలితా దేవి మాడభూషి 16, లలిత సహస్రనామ రాగేశ్వరి - ముదిగొండ మల్లీశ్వరి 17. భారతీయ సంస్కృతి ప్రవదన వేణీ -సత్యవాణి 18,100 ఛందస్సుల జపమాల డా బి ఉమాదేవి జంధ్యాల - 19%6% 20 సాహిత్య చూడామణులు -సత్యవాడ సోదరీమణులు (రఘునాథమ్మ, సూర్యకుమారి 21. ప్రాచీన సాహిత్యాభిలాషికి -ముదిగొండ సీతా రావమ్మా 22. భక్తి శతక సుమబాల -మున్నంగి లలిత కళ-23, స్త్రీవాద సాహిత్యపు గంగా -ఓల్గా 24.. రుబాయిల కొమ్మ డా.మరుదాడు అహల్య 26, అష్టోత్తర శత గేయ మాలికా దేవి -చాడా లలితాదేవి 26. కన్నడ తెలుగు సాహిత్యవారధి డా. దివాకర్ల రాజేశ్వరి - 27. భాషా సాహితీ గుణ సంపన్న -డా అరుణ వ్యాస్ 26. సామాజిక సేవల రాణి -పద్మజ వాణి 29. అన్నమయ్య సాహిత్య శోధనా విహారి - శోభా దేవి రేవూరి 30, సాహిత్యాల మేనా -కోండ్ మీనా 31. నవ్య కథాంశాల పుట్టి -పాపఎర్రంశెట్టి 32. పద్య నాటక గరిమ -ఉప్పలపాటి కుసుమ 33. సమాజ సేవల సాగుబడి - సంధ్య గోళ్ళమూడి 34, ధ్యాస సాగర మంజరి డా. జి.వి రాజేశ్వరి35, 70ధారావాహికల రచనా స్ఫూర్తి -రా జి భవాని కృష్ణమూర్తి 36, వార్తా సాహిత్య సంచారి అఖిలేశ్వరి 37, హిందీ సాహిత్య ప్రేమలత -డా.ఆర్ .సుమన్ లక 36, విశిష్ట కల, గళా కారిణి ఝాన్సీ కె.వి. కుమారి 39. విభిన్న కళా రంగాల సబల-దా జానకీ. ప్రభల 40, సరస్వతీ పాత్రి, బహుభాషా భూషణి డా పుట్టపర్తి నాగపద్మిని 41. జర్నలిజవు పరమాల డా. తిరుషుల నీరజ 42 తెలుగు సాహితీ భారతి -డా. సి భవానీ దేవి- 43. చేమంతికల మత్తడి -బి లీలారెడ్డి. తదితరులను సత్కరించారు.

# దేశం అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యం

**- ఎంపీగా గెలిపిస్తే గూడూరు నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తా**

**- కూటమి తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వరప్రసాదరావు**

**- కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం**

**- తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప**

**- పార్టీలో చేరిన విశ్రాంతి బ్యాంకు ఉద్యోగి నర్సప్ప**

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వరప్రసాదరావు, చంద్రప్పలు**





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గత పది సంవత్సరాలుగా భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలన ప్రపంచ దేశాలు చర్చించుకునేలా చేపట్టారని, ఇంకా అభివృద్ధి చెందాలంటే ఖచ్చితంగా మళ్లీ భారతదేశానికి నరేంద్ర మోడీని ప్రధానిగా గెలిపించుకోవాలని కూటమి తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణం సనత్ నగర్ లో తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప,,నాయుకులతో కలిసి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వరప్రసాదరావు మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపిస్తే సంవత్సరంలోపు సముద్ర ముఖద్వారాలను ఓపెన్ చేయిస్తామని అదే విధంగా పులికాట్ సరస్సులో కేంద్ర పర్యావరణ శాఖ ఆంక్షలను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సడలింప చేయిస్తానని వెల్లడించారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను భారతదేశంలోనే ఒక రోల్ మోడల్ గా రూపొందించేందుకు కృషి చేస్తానన్నారు. గూడూరు పట్టణంలో అసంతృప్తిగా మిగిలిపోయి ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తానన్నారు. అదే విధంగా వివేకానంద రోడ్డు ఎదురుగా ఉన్న రైల్వే గేట్ ప్రాంతంలో బాక్స్ టైప్ బ్రిడ్జిని నిర్మించి ఆ ప్రాంత ప్రజల సమస్యలను తొలగిస్తానన్నారు. ఆటోనగర్ నిర్మాణాన్ని వేగవంతంగా జరిగేలా చూస్తానని వెల్లడించారు. గూడూరు పట్టణంలోని చెరువును నందనవనంగా తీర్చిదిద్ది విహారయాత్రాస్థలంగా ఏర్పాటు చేస్తామన్నారు. గూడూరు మున్సిపాలిటీకి అమృత పథకంతో సమానంగా కేంద్రం నుండి నిధులు తెప్పించి అభివృద్ధి చేస్తానన్నారు. గూడూరు నియోజకవర్గం వాకాడు మండలం మనపాడు, నవాబుపేట ప్రాంతాల్లో అటవీశాఖ అనుమతితో రోడ్ ఏర్పాటు చేస్తానన్నారు. ఎన్డీఏ కూటమి గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సునీల్ కుమార్ ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను కూటమి నాయకులతో కలిసి భారీ విజయానికి కృషి చేయాలన్నారు. తనను ఎంపీగా, సునీల్ కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో సంయుక్తంగా గూడూరు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించే సంక్షేమ పథకాలు ,అభివృద్ధి ప్రపంచ దేశాల్లో కీర్తింపబడుతున్నాయన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం ఒకటిగా గుర్తించేందుకు నరేంద్ర మోడీ పాలనే నిదర్శనం అన్నారు. ఎన్డీఏ కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాదరావు గుర్తు కమలం, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ గుర్తు సైకిల్ పై టిడిపి, జనసేన పార్టీ నాయకులతో కలిసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు బిజెపి నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు సైనికుల్లా కృషి చేయాలన్నారు.అనంతరం రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ నరసప్ప బీజేపీ పార్టీలో చేరారు ఆయనకు వరప్రసాద్ రావు,బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన నరసప్ప మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆశయాలకు ఆకర్షితుడు నై బిజెపిలో చేరానని పేర్కొన్నారు. వరప్రసాదరావు గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆయన చేసిన అభివృద్ధి పనులు ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఉన్నాయన్నారు.

ప్రపంచ దేశాల్లో ఎక్కడికి వెళ్ళినా భారతదేశం అంటే వారికి గుర్తొచ్చేది ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారతీయ జనతా పార్టీలో వర ప్రసాదరావుతో కలిసి తాను పనిచేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గూడూరు పరిసర ప్రాంతాల్లో ని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల్లో సీనియర్ మేనేజర్ గా పనిచేసిన అనుభవం తనకు ఉందని, రైతులు ప్రజలతో సన్నిహిత సంబంధం ఉందన్నారు. దీంతో కూటమి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న డాక్టర్ వెలగపల్లి వరప్రసాద రావు, పాశిం సునీల్ కుమార్ ల గెలుపుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి , గిరి రెడ్డి, కోటారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బిందు రెడ్డి, వాకాడు ,చిట్టమూరు, కోట మండల పార్టీ అధ్యక్షులు వల్లి ప్రసాద్, శరత్ రెడ్డి, రమేష్, యారం వెంకటసుబ్బయ్య, మన్నెం శ్రీనివాసులు శ్రీనివాసులు, దయాకర్,వినిష్ దాసరి వెంకటేశ్వర్లు,,దిలీప్, మధిర సునీల్ కుమార్, మహిళా నాయకురాళ్లు తూపిలి లక్ష్మి , జీనత్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# జైభారత్ ఉద్యమం చాలా గొప్పది స్ఫూర్తి దాయకం

# గూడూరు డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి

- ఓటును అమ్ముకొంటె శవంతో సమానం
  అంటూ జైభారత్ అవగాహన కార్యక్రమం
- గోడపత్రికలను ఆవిష్కరించిన డీఎస్పీ
- ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టాలి
- ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి
- ఓటును అమ్ముకోవద్దు
- జైభారత్ సంస్థ నాయుకులు వెల్లడి

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** ధన స్వామ్యాన్నిబద్దలుకొట్టాలి,ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి , ఓటును అమ్ముకోవద్దు , నోట్లకి మద్యానికి ఐదు సంవత్సరాల భవిష్యత్తును అమ్మిన మనిషి బ్రతికున్న శవంతో సమానం అనీ జై భారత్ సంస్థ నాయుకులు వెల్లడించారు. మంగళవారంజైభారత్ సంస్థ జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ లోకనాథ్ మరియు జైభారత్ నాయకులు శ్యాంసుందర్, తలారి నాగరాజు, ఉమాఆధ్వర్యంలో తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరంజైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ లోకనాథ్ మరియు జైభారత్ నాయకులు శ్యాంసుందర్,తలారి నాగరాజు, ఉమా తదితరులతో కలసి ఆయన గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ల లో ఓటును అమ్ముకోవద్దని , అలా అమ్ముకున్న వారు చచ్చిన శవంతో సమానమని జైభారత్ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. –ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఎన్నికల్లో ఎటు చూసినా వందలు, వేల కోట్ల ధన ప్రవాహం కనిపిస్తుందనీ పేదలు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితే లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇలాంటి పరిస్థితిలో జైభారత్ సంస్థ వారు గత 16 సంవత్సరాలు ఈ నిర్విరామంగా ఓటర్లను అమ్ముడు పోకుండా చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పగా ఉన్నాయన్నారు. ఎన్నికలలో ఓటర్లు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా మీ అభీష్టానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి జైభారత్ చేస్తున్న కృషి కి అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ లోకనాథ్ మాట్లాడుతూ బడాభూస్వాములు, ఆర్థిక నేరగాళ్ళు మన దేశాన్ని ప్రజలను అత్యంత పేదల్లో కెళ్ళ పేదలను కనీస పార్లమెంట్, అసెంబ్లీ వైపు చూసే పరిస్థితి లేకుండా



చేస్తున్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీల్లో ఇప్పటికి ఇంకా కనీసం చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా ఎన్నో ఉప కులాలు ఇంకా నాగరిక సమాజానికి దూరంగా దుర్భరంగా జీవిస్తున్నారు. ఇది ప్రజా స్వామ్యానికి ముప్పు,ఇలాంటి పరిస్థితి మారాలి అంటే ఎన్నికల్లో స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా ఓటు వేయాలి, డబ్బులకి, మద్యానికి లొంగి పోవొద్దు. ఓటు అనేది మన జీవితం ఎంతో విలువైనది అని గ్రహించాలని కోరారు.

## మల్కాజ్ గిరి గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### -జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు గజ్వెల్ శంకర్



**జవహర్ నగర్ (ప్రశ్న న్యూస్ )** మల్కాజ్గిరి పార్లమెంట్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే, అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం ఖాయమని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు గజ్వెల్ శంకర్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం 9 వ డివిజన్ సంతోష్ నగర్ లో జవహర్ నగర్ ఓబీసీ సెల్ అధ్యక్షులు గజ్వెల్ శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇందిరమ్మ ఇండ్లు 500 రూపాయలకే సిలిండర్ మహిళలకు వడ్డీ లేని రుణాల వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. కుల మత వర్గ ప్రాంత భేదం లేకుండా పాలన చేయడం కాంగ్రెస్ పార్టీకే సొంతమని చెప్పారు. త్వరలోనే రైతు రుణమాఫీ చేస్తానని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన విషయం తెలిసిందే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడ్డ విధంగానే మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫిక్ లక్ష్మణ్ నాయక్ జాన్ 9వ డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి యాదమ్మ పలువురు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే వైయస్ జగన్మోహన్ రెడ్డి అజెండా

## వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** ప్రజల సంక్షేమమే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అజెండాని వైఎస్ఆర్సిపి అభ్యర్థి మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని 27 వార్డులో ఎన్నికల ప్రచార నిర్వహించారు . స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ దేవసేనమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డి,ని గెలిపించాలని ఎమ్మెల్యేగా మేరీగా మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని 27వార్డు పరిధిలోని ప్రచార నిర్వహించారు గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు తిరుపతి జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. చైర్మన్ పొనక దేవసేనమ్మ,,మాజీ కౌన్సిలర్ బాలబోయిన రమేష్, వార్డ్ ఇంచార్జ్ సురేష్,, దాన శేఖర్,, ఈఇబోయిన కోటి,, అనింగి నాగరాజు,, జనార్దన్ రెడ్డి,, చెవూరు విజయ్ మోహన్ రెడ్డి, ,నాసిన నాగులు,, సుప్రియ రెడ్డి,, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, ,అల్తాఫ్, రఫీ, జయరామయ్య,నారాయణ రెడ్డి, ప్రశాంత్, , బాబు, తదితరులు పాలుగోన్నారు..

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**ములుగు (ప్రశ్న న్యూస్ )** ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది స్థానికుల వివరాల ప్రకారం తాడ్వాయి పసర జాతీయ రహదారి 163 పై ఓకే బైకుపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్న క్రమంలో వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది వెంకటాపురం మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి వాజేడు మండలానికి చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక వైద్యశాలకు తరలించడం జరిగింది వీరు ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసి ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది.

# మాదిగల మద్దతు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి కే

### రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం

### తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ



**కోదాడ ( ప్రశ్న న్యూస్)** నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు. రఘువీర్ రెడ్డి కే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో పట్టణ అధ్యక్షులు ఏర్పుల. చిన్ని మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి. పాపయ్య ఆదేశాల మేరకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలం అంతా ఐక్యంగా ఉండి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్సీ, రాజ్యసభ, నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో ఉన్న 17 ఎంపీ స్థానాల్లోమాదిగల అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి. లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కునుకు. జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల. అబ్రహం జిల్లా కార్యదర్శి బొల్లె పోగు. స్వామి, కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల. ప్రసాద్, అనంతగిరి మండల అధ్యక్షులు కొత్తపల్లి. శ్రీనివాస్, మోతే మండల అధ్యక్షులు ఉప్పల్లి.వినోద్, మునగాల మండలం నాయకులు రాంబాబు. పెదమర్తి. బాబురావు ఏర్పుల. వేణు, చింత. వినయ్ కుమార్, గోపి, రాహుల్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పదిమందికి గాయాలు

**అదిలాబాద్** ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్ర సమీపంలోని దేవాపూర్ చెక్ పోస్ట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పది మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. ఓ శుభకార్యానికి జైనూర్ నుండి మాహోర్ వెళ్తున్న క్రమంలో మంగళవారం మావల సమీపంలోని దేవాపూర్ చెక్ పోస్టు వద్ద జాతీయ రహదారిపై బొలెరో మ్యాక్స్ వాహనం ను, మరో వాహనం ఓవర్ టెక్ చేస్తున్న క్రమంలో బొలెరో మ్యాక్స్ వాహనం బోల్తా పడింది. దీంతో ఇందులో ప్రయాణిస్తున్న పదిమందికి గాయాలయ్యాయి వెంటనే వారిని అంబులెన్స్ ద్వారా ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు

# జైలు వార్డరు ఆత్మహత్య

**అవనిగడ్డ** అవనిగడ్డ సబ్ జైల్ లో జైల్ వార్డరుగా పనిచేస్తున్న దాసరి నాగ శివకుమార్ (37)ఆత్మహత్య చేసుకున్నాడు. అవనిగడ్డలో తాను నివాసం ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అవనిగడ్డ ఎస్సై రమేష్, సి.ఐ త్రినాధ్ శివకుమార్ మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదు

**కోనసీమ** పి.గన్నవరం నియోజకవర్గంలో ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటన కొనసాగింది. అంబాజీపేట బహిరంగసభలో వైయస్ షర్మిల మాట్లాడుతూ చంద్రబాబు, జగన్ పరిపాలించిన పది ఏళ్లలో రాష్ట్రం ఏం అభివృద్ధి జరగలేదు. రాష్ట్రం ఇసుక, మద్యం మాఫియా గా మారింది. కొత్తగా రాష్టానికి డ్రగ్స్ కంటైనర్లు వస్తున్నాయి. ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యల కోసం జనాల్లోకి రాలేదు. కనీసం సొంత ఎమ్మెల్యేలు కూడా అపాయింట్మెంట్ ఇవ్వలేదు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసినవారికి టికెట్లు ఇచ్చి అధికారులు చేపడుతున్నారు. దళితులకు శిరోముండనం చేసిన వ్యక్తులకు టిక్కెట్లు ఇస్తున్న వ్యక్తి జగన్. సొంత చిన్నాన్న చంపిన అవినాష్ రెడ్డికి చ్చిన ఘనత జగన్మోహన్రెడ్డిది.రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి అనారోగ్యానికి గురై 25 శాతం మంది చనిపోతున్నారు. చంద్రబాబు, జగన్ ప్రత్యేక హోదా కోసం ఎప్పుడైనా ఒక ఉద్యమం చేశారా. చంద్రబాబుకు,జగన్, పవన్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్టే. ఈసారి ఓటు వేసేటప్పుడు ఆలోచించి ఓటు వేయండి లేదంటే మరో 5 ఏళ్ళు వెనక్కి పోతామని అన్నారు.

# పి గన్నవరంలో కూటమి అభ్యర్ధి ప్రచారం

**కోనసీమ** గోదావరి లంక గ్రామాల మధ్య ఉన్న పి. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానని జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గన్నవరం , ఎర్రం శెట్టి వారి పాలెం గ్రామాల్లో ఎన్డీఏ అభ్యర్థి గిడి సత్యనారాయణ విస్తృత ప్రచారం చేపట్టారు. ఉమ్మడి కూటమి అధికారంలోకి తీసుకువస్తే లంక గ్రామాలకు వంతెనల ద్వారా బాహ్య ప్రపంచంతో అనుసంధానం చేస్తామని ,గోదావరి కోత నివారణకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు

## మే 1న తెలుగు రాష్ట్రాలలో బ్యాంక్స్‌కు సెలవు

**హైదరాబాద్ :** మే 1 వ తేదీన(బుధవారం) కొన్ని రాష్ట్రాలలో బ్యాంక్ సెలవు ప్రకటించారు. వాటిలో తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మణిపుర్, కేరళ, బెంగాల్, గోవా, బీహార్ ఉన్నాయి. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని 'మే డే' గా జరుపుకుంటుండంతో ఈ హాలీడే ప్రకటించారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 11 మంది మృతి

**న్యూ ఢిల్లీ :** వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 1 1 మంది మృతి చెందిన సంఘటన కేరళ, బిహార్ రాష్ట్రాలలో జరిగింది. కేరళలోని కన్నూరు ప్రాంతం పునచెర్రీ గ్రామ శివారులో కారు, లారీ ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లారీ డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. కాగా బిహార్‌లోని భగల్‌పూర్ ప్రాంతం అమపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై ట్రక్కు టైర్ పేలడంతో కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. వివాహ వేడుకుల నిమిత్తం కారులో ధపారి నుంచి కహల్‌గాం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు.

## లేడీస్ బాత్రూంలో వీడియో చిత్రీకరణ

లేడీస్ హాస్టల్ బాత్రూం విండోలో నుంచినిందితుడు సెల్ ఫోన్ పెట్టిన వీడియో తీసిన ఘటన బయటపడింది. యువతి స్నానం చేస్తుండగా వీడియో తీసాడు. యువతి గుర్తించి కేకలు వేయడంతో పరారు అయ్యాడు. మధురానగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది

## అసుపత్రిలో గర్భిణీ మృతి..బంధువుల అందోళన

**హైదరాబాద్** వైద్యం వికటించడంతో నిండు గర్భిణీ శాంతి ( 25 )మృతి చెందిన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శంషాబాద్ కి చెందిన శాంతి గత తొమ్మిది నెలల నుంచి మోతి నగర్ లో ఉన్న పద్మప్రియ హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటుంది. ఈనెల 27న నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్ కి తీసుకొచ్చారు. వైద్యురాలు డబ్బులు చెల్లిస్తేనే వైద్యం చేస్తాననడంతో 50,000 చెల్లించారు. ఆ తర్వాత ఇక్కడ సరైన వసతులు లేవని ఎస్సార్ నగర్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తన సొంత వాహనంలో న వైద్యురాలు తీసుకోచ్చింది. అమీర్పేట్ లో హాస్పిటల్ లో అప్పటికే గర్భిణీ చనిపోయిందని ప్రకటించారు. దాంతో మృతురాలి బంధువులు మోతి నగర్ లోని పద్మప్రియ హాస్పిటల్ తమకు న్యాయం చేయాలంటూ ముందు ఆందోళనకు దిగారు. బంధువులు పద్మప్రియ హాస్పిటల్ పైన ఫిర్యాదు చేయడంతో బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని వైద్యురాలిపై కేసు నమోదు చేసారు. సిన

## విస్తృతంగా ప్రచారానికి కాంగ్రెస్ ఏర్పాట్లు

**మేడ్చల్** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుంది..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేంద్ర రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగాఎర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉమ్మడిగా ప్రెస్ మీట్ నిర్వహించారు.. గత అసెంబ్లీ ఎన్నికలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి బిజెపి నుండి పోటీ చేసిన కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో పార్టీకి బలం చేకూర్చే నాయకులందరూ ఒకే వేదిక మీదకు రావడం పార్టీకి శుభప్రదమని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పార్టీని గెలుపిస్తాయని నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ఇంచార్జ్. కొలను హనుమంత్ రెడ్డి . 2 తారీకు 6 తారీకు 9వ తారీకు రోడ్ షోలు నిర్వహిస్తామని కులం హనుమంత్ రెడ్డి అన్నారు దీన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అందుబాటులో వుంటా..సేవ చేసుకంటా

**రంగారెడ్డి** ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసుకుంటానని హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. చంపా పేట లోని సామ సరస్వతీ గార్డెన్ లో నియోజకవర్గం ఇంచార్జ్ సామ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు
అందరూ 13రోజుల పాటు కష్టపడి పనిచేయాలని సూచించారు. బిఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాలుకు గాయమైన కూతురు జైల్లో ఉన్న మనసును నిబ్బరంగా ఉంచుకొని తెలంగాణలో ఎంపీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపుతు ప్రతినిత్యం ప్రజల కోసం కష్టపడుతున్న కేసీఆర్ ను ఆదర్శంగా తీసుకొని నాయకులు కార్యకర్త కష్టపడి గెలుపు కోసం పని చేయాలని కోరారు.ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.జైశ్రీరామ్ అని నిదానంతో బిజెపి పార్టీ నాయకులు ప్రజలను ఓటు అడుగుతున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ స్వప్నా రెడ్డి. డివిజన్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్ రెడ్డి. నాయకులు అజాం అలీ.మైలకోల్ మహేందర్ యాదవ్. వివిధ డివిజన్ల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.:

# మోదీ బొమ్మ ఎందుకు లేదంటే.?

అన్నమయ్య (ప్రశ్న న్యూస్) ఏపీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ నేతల మధ్య మాటలయుద్ధం పెరుగుతోంది. ఇక ఓటర్లను ఆకర్షించేందుకు ఇప్పటికే పార్టీలు మేనిఫెస్టోలు సైతం ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీ తన మేనిఫెస్టో రిలీజ్ చేయగా టీడీపీ కూటమి సైతం మంగళవారంఎన్నిక మేనిఫెస్టో విడుదల చేసింది. ఉండవల్లిలోని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసంలో కూటమి నేతలు ఎన్డీయే కూటమి ఉమ్మడి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్, బీజేపీ నేత సిద్ధార్థ్ సింగ్ పాల్గొన్నారు. అయితే టీడీపీ కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోపై సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సెటైర్లు వేశారు. టీడీపీ రిలీజ్ చేసిన మేనిఫెస్టోపై జగన్ స్పందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ జగన్ అన్నమయ్య జిల్లా కలికిరిలో పర్యటించారు. కలికిరిలో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడిన వైఎస్ జగన్ టీడీపీ మేనిఫెస్టోపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలోని ఎన్డీయే కూటమిలో మూడు పార్టీలు ఉంటే ఉమ్మడి మేనిఫెస్టోలో మూడు పార్టీల గుర్తులు పెట్టుకునే పరిస్థితి కూడా లేదంటూ విమర్శించారు. " ఈ రోజు మేనిఫెస్టో రిలీజ్ చేస్తున్నారనగానే బీజేపీ అధిష్ఠానం చంద్రబాబుకు ఫోన్ చేసింది. మేనిఫెస్టోలో మీ ఫొటోలు పెట్టుకోండి కానీ మోదీ ఫోటో పెట్టొద్దని చెప్పింది. మోదీ ఫోటో పెడితే ఒప్పుకోమని బీజేపీ పెద్దలు స్పష్టం చేశారు. ఉచిత హామీలతో ప్రజలకు మోసం చేసేందుకు చంద్రబాబు బరితెగించారు. చివరకు మూడు పార్టీల గుర్తులు పెట్టుకునే పరిస్థితి కూడా లేదు. ఆయన హామీలు మోసం దీంతో తేలిపోయింది" అంటూ వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఎన్నికల మేనిఫెస్టోపై ప్రధాని మోదీ, బీజేపీ గుర్తు లేకపోవటంపై ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు క్లారిటీ ఇచ్చారు. బీజేపీ జాతీయ పార్టీ అని ఆ పార్టీ జాతీయ స్థాయిలో మేనిఫెస్టో విడుదల చేసిందని చెప్పారు. జాతీయ పార్టీకి ప్రత్యేకంగా రాష్ట్రాలలో మేనిఫెస్టోలు ఉండవన్న చంద్రబాబు మేనిఫెస్టోలో చెప్పిన హామీల అమల్లో మాత్రం కేంద్రం సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. అయితే మేనిఫెస్టో సమయంలో జరిగిన ఈ పరిణామాలు ప్రస్తుతం ఏపీవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మేనిఫెస్టో విడుదలకు ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి సైతం గైర్హాజరు కావటం చర్చకు తావిస్తోంది. ఎన్డీయే కూటమిలో బీజేపీ, టీడీపీ, జనసేన భాగస్వాములుగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఉమ్మడి ప్రచారంలో కాషాయ నేతలు కనిపించడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకూ ప్రధాని మోడీ కేవలం ఒక్కసారి మాత్రమే ఏపీలో ప్రచారానికి వచ్చి వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సైతం ప్రచారంలో కనిపించడం లేదు. దీంతో బీజేపీ అభ్యర్థులతో కలిసి చంద్రబాబు, పవనే ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో మ్యానిఫెస్టో కూటమిలో మరో చిచ్చు రేపినట్లయింది.

## బీఆర్ఎస్ అన్ని సమస్యలను పది సీట్లు తీర్చేస్తాయా.?

మద్దతుతో ప్రభుత్వం ఏర్పడే పరిస్థితి రాలేదు. ఏ పార్టీకి అయినా ప్రజలు పూర్తి మెజార్టీ ఇస్తున్నారు.

### మోదీ సర్కార్‌పై తీవ్ర వ్యతిరేకత ఉందనుకుంటున్న ప్రాంతీయ పార్టీలు

గత ఎన్నికల సమయంలో మోదీ సర్కార్ కు చాలా వ్యతిరేకత ఉందని పూర్తి మెజార్టీ రాదని మూడో కూటమిగా చక్రం తిప్పాలని ఆశపడి. ఆవేశపడిన చంద్రబాబునాయుడు ఎన్నికలకు ఏడాది ముందు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు. కానీ ఫలితాలు మాత్రం ఆయనను నిరాశపరిచాయి. అటు కేంద్రంలో కాదు రాష్ట్రంలోనూ పరాజయాలు ఎదురయ్యాయి. పోయిన సీఎం పీఠం కోసం ఆయన రియలైజ్ అయి బీజేపీతోనే జట్టు కట్టి తన ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కానీ కేసీఆర్, కేటీఆర్, జగన్ లకు మరో ఆప్షన్ లేదు. ఖచ్చితంగా కేంద్రంలో తమపై ఆధారపడే ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. కానీ కేంద్రంలో హంగ్ వచ్చే అవకాశం ఎంత తక్కువగా ఉన్నాయో జగన్ , కేటీఆర్ తాము ఆశిస్తున్న ఫలితాలు సాధించడం కూడా అంతే తక్కువగా ఉన్నాయన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది.

### బీఆర్ఎస్ అన్ని సీట్లు వస్తాయో రావో కానీ.. సవాళ్లను ఎదుర్కోవాలంటే ఆ ఎంపీ సీట్లు కావాల్సిందే

రాజకీయ పార్టీల నేతలకు ఆశ ఉండవచ్చు కానీ అత్యాశ ఉండకూడదు. అలాంటి అత్యాశతోనే కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీకి గడ్డు పరిస్థితి వచ్చిందని రాజకీయ వర్గాలు చెబుతూ ఉంటాయి. బీఆర్ఎస్‌కు ఇలా ఆశించం మినహా ఆప్షన్ లేదు. పార్టీ క్యాడర్ ను నమ్మించకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో ఏదో ఓ పార్టీ కోసం పని చేసుకుంటారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత సీట్లు రాకపోతే ఎవరూ ఆపలేరు. కనీసం ఈ ఎన్నికల వరకైనా ఆపాలని కేటీఆర్ ప్రయత్నం కావొచ్చు. ప్రజలు కేసీఆర్, కేటీఆర్ చేతికి చక్రం ఇస్తారా లేదా అన్నది జూన్ నాలుగో తేదీన తేలుతుంది. ఆ రోజున అనుకున్న సీట్లు వస్తే బీఆర్ఎస్ సమస్యలన్నింటికీ ఓ పరిష్కారం వచ్చినట్లే అనుకోవచ్చు. రాకపోతే మాత్రం కేటీఆర్, కేసీఆర్ ఐదేళ్ల పాటు చేసే సమరంలో ఎన్నో ఇబ్బందులు పడాల్సి ఉంటుంది.

# ఇప్పుడే ఎందుకు అరెస్టు చేశారు.?

ధర్మాసనం కేజ్రీవాల్ అరెస్ట్ సందర్భంపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ ఢిల్లీ లిక్కర్ కేసులో న్యాయపరమైన విచారణలు లేకుండా క్రిమినల్ చర్యలను కేంద్ర ఏజెన్సీ చేపట్టవచ్చా లేదా అనేది కూడా చెప్పాలని తెలిపింది. ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కాగా ఆయన తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇక ఈ కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేయడాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించగా ఆ నిర్ణయాన్ని ఆప్ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మార్చి 21 వ తేదీన కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 1 వ తేదీ నుంచి తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్ మే 7 వరకు జ్యుడీషియల్ కస్టడీలో ఉండనున్నారు.

# సైకో పాలన పోయి కూటమి పాలన రావాలి

మేరకు అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యూటీ ఇస్తామని, ఆశ వర్కర్లకు కనీస వేతనం పెంపునకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా మరిన్ని హామీలను చంద్రబాబు ప్రస్తావించారు.

### రూ.5 లక్షల వడ్డీ లేని రుణాలు

'మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తాం. విజయవాడ సమీపంలో హజ్ హౌస్ నిర్మిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్ కు ఏటా రూ.100 కోట్లు మంజూరు చేస్తాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ ఇస్తాం. పశువుల కొనుగోలు, దాణా, మందుల కొనుగోళ్లపై సబ్సిడీలు ఇస్తాం.

గోకులాల ఏర్పాటు, మేత కోసం బంజరు భూములు కేటాయిస్తాం. 'గోపాలమిత్ర' పునర్నియామకం దిశగా చర్యలు చేపడతాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తాం. ఇమామ్ లకు రూ.10 వేలు, మౌజమ్ లకు రూ.5 వేల గౌరవ వేతనం ఇస్తాం. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తాం. అలాగే, మసీదుల నిర్వహణకు ప్రతి నెలా రూ.5 వేలు ఇస్తాం.' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### 9 గంటల ఉచిత విద్యుత్

అధికారంలోకి రాగానే వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ అమలు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'కాపు సంక్షేమం కోసం ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల నిధులు కేటాయిస్తాం. కాపు భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేస్తాం. కాపు యువత, మహిళల నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం. అమరావతిలో 5 ఎకరాల్లో అల్లూరి స్మృతివనం ఏర్పాటు చేస్తాం. భోగాపురం ఎయిర్ పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెడతాం. మాజీ సైనికోద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. అగ్రకులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తాం. పేదల గృహ నిర్మాణానికి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం కేటాయిస్తాం. ఏజెన్సీలో ఆదివాసీ ఉపాధ్యాయులను నియమిస్తాం.' అని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంక్షించే మేనిఫెస్టోను రూపొందించామని టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని ఆయన పునరుద్ఘాటించారు.

# పదోతరగతి ఫలితాల్లో బాలికలదేపై చేయి

సిద్ధిపేట జిల్లా రెండోస్థానంలో, 98.27 శాతం ఉత్తీర్ణతతో సిరిసిల్ల జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఇక 65.10 ఉత్తీర్ణతతో వికారాబాద్ జిల్లా అట్టడుగు స్థానంలో నిలిచింది. తెలంగాణలో గతేడాది ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు పదోతరగతి వార్షిక పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను మే 10న విడుదల చేశారు. అయితే ఈ సారి లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించారు. గతేడాది ఫలితాల ప్రకటనకు 27 రోజుల సమయం పట్టింది. ఈసారి కూడా 27 వ్యవధిలోనే ఫలితాలను ప్రకటించనున్నారు.

# కూటమి మేనిఫెస్టో విడుదల

గ్యాస్ సిలిండర్లు ఉచితం
- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- దివ్యాంగులకు పింఛను రూ.6 వేలకు పెంపు
- బీసీలకు 50 ఏళ్లకే రూ.4 వేలు పింఛను
- 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500
- యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు
- నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి
- తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు
- రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం
- వాలంటీర్ల గౌరవవేతనం రూ.10 వేలకు పెంపు
- పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం, నిర్మాణం
- ఇసుక ఉచితం.. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం
- ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్.. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా
- భూ హక్కు చట్టం రద్దు.. కరెంటు ఛార్జీలు పెంచబోమని హామీ
- చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200.. మర మగ్గాలుంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- పెళ్లి కానుక కింద రూ.లక్ష అందజేత.. విదేశీ విద్య పథకం పునరుద్ధరణ
- పండుగ కానుకలు మళ్లీ ప్రారంభం.. నాణ్యతలేని మద్యాన్ని అరికట్టి, ధరల నియంత్రణ
- ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పథకాల పునరుద్ధరణ
- చేనేతలకు ప్రత్యేక విధానాలు, పథకాలు
- ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25వేల గౌరవ వేతనం
- మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20వేలు ఆర్థిక సాయం.. 217 జీవో రద్దుకు హామీ.. బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం
- స్వర్ణకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకుంటాం
- డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు
- చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు
- ఆడపిల్లల విద్యకోసం 'కలలకు రెక్కలు పథకం' ప్రారంభం
- ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ
- ఎన్డీఏ తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు
- చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు
- బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు
- ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి, సరైన పరిష్కార మార్గం
- ఔట్‌సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం
- కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తాం
- ఆదరణ పథకం కింద ఏటా రూ.5వేల కోట్లతో పరికరాలు
- అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం
- ఇప్పటికే మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇస్తాం
- దోబీ ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు
- వడ్డెరలకు క్వారీల్లో 15శాతం రిజర్వేషన్లు. రాయల్టీ, సీనరేజీల్లో మినహాయింపు
- జర్నలిస్టులకు అక్రిడేషన్ల విషయంలో కూడా నిర్ణయం, మంచి చేస్తామని హామీ
- న్యాయవాదులకు ప్రభుత్వ స్టైఫండ్ కింద రూ.10వేలు
- లా అండ్ ఆర్డర్ విషయంలో సరైన నిర్ణయాలు
- రాజధానిగా అమరావతి కొనసాగింపు
- ప్రతి మండలంలో జనరిక్ మందుల దుకాణాలు
- అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం
- రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య బీమా
- అందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు
- విజయవాడలో హజ్ హౌస్ నిర్మిస్తాం
- ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల

టీడీపీ అధినేత చంద్రబాబు 11 నెలల క్రితమే రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టోను ప్రకటించిన సంగతి తెలిసిందే. జనసేనతో పొత్తు ఖరారయ్యాక ఆ పార్టీతో సంప్రదించి మరికొన్ని హామీలను జోడించారు. టీడీపీ, జనసేన, బీజేపీతో పొత్తు ఖాయమయ్యాక మూడు పార్టీల నేతలు ఉమ్మడి మేఫెస్టోపై కసరత్తు చేశారు. నేటి అవసరాలు తీరుస్తాం - రేపటి ఆకాంక్షలు నెరవేరుస్తాం అంటూ ఈ మేనిఫఎస్టోను రూపొందించారు. సమాజంలోని అన్నివర్గాల అభ్యున్నతి కోసం మరిన్ని కొత్త పథకాలను ఎన్డీఏ కూటమి ప్రకటించింది. 2014-2019 మధ్య టీడీపీ కొన్ని పథకాలను అమలు చేసింది అయితే వాటిలో నిలిచిపోయిన వాటిని మళ్లీ అమలు చేయాలని నిర్ణయించారు. అన్న క్యాంటీన్‌లు, పండుగ కానుకలు వంటివి ఉన్నాయి. టీడీపీ గతంలో ప్రకటించిన సూపర్ సిక్స్‌ను ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రింట్, టీవీ, సోషల్ మీడియాలో ప్రకటనల రూపంలో విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు.

# తెలంగాణలో తీవ్ర వడగాలులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన ఎండలు, వడగాలులు కొనసాగుతున్నాయి. తాజాగా, భారత వాతావరణ శాఖ సూచనలు జారీ చేసింది. రాష్ట్రంలో మే 4వ తేదీ వరకు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ఈ మేరకు అప్రమత్తం చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి , నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో నేడు వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మే 2న హైదరాబాద్, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.మరోవైపు, శుక్ర, శనివారాల్లో ఆదిలాబాద్, నిర్మల్, కుమురంభీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది ఇలావుండగా, రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్‌లో నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ప్రకారం.. సోమవారం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటాయని తెలిపింది. నల్గొండ, ములుగు జిల్లాల్లో 45 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొంది. మరోవైపు, హైదరాబాద్ నగరానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# రేవంత్ డబుల్ ఆర్ టాక్స్ వసూలు చేస్తుంటే మీరేం చేస్తున్నారు

ఇవాళ ఛోటాభాయ్ అక్రమాలను "డబుల్ %-%ఆర్" టాక్స్ వసూళ్లను చూసీ చూడనట్టు వదిలేస్తే రేపు "డబుల్ ఇంజన్ సర్కారు" ఏర్పాటుకు మీకు సహకరిస్తాడనా? తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా బడే భాయ్, ఛోటా భాయ్ ది ఒకే మాట %-% ఒకే బాట. ఒకరు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును బలిచేయాలని చూస్తుంటే మరొకరు తమిళనాడు కోసం తాకట్టుపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. గోదావరి జలాలను తరలించుకుని పోవాలనేనా కాళేశ్వరంపై ఈ కక్ష.? మీకు, మీ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతులపై ఎందుకీ వివక్ష.? పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణకు వచ్చారు. మరి అదే పార్లమెంట్ లో ఇచ్చిన హామీలకు ఎందుకు పాతరేశారు? పదేళు గడిచినా తెలంగాణ విభజన హక్కులను ఎందుకు కాలరాశారు?అత్యున్నత చట్టసభలో ఇచ్చిన హామీలకే దిక్కులేకపోతే బహిరంగ సభల్లో బీజేపీ వాగ్దానాలను ప్రజలెలా విశ్వసిస్తారు? కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దెబ్బతీసే ఈ ఫెవికాల్ బంధంపై యుద్ధానికి తెలంగాణ సమాజం సిద్ధం.! అచ్చే దిన్, సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్ అంటూ మీరిచ్చిన నినాదాలు ఎందుకు విధానాలుగా మారలేదో చెప్పండి. పదేళ్ల బీజేపీ పాలన తరువాత కూడా ఉచిత రేషన్ పథకం కింద దేశంలో 80 కోట్ల మంది పేదలు ఎందుకు ఉన్నారో వివరించండి వికసిత్ భారత్ ఎలా సాధ్యమో సెలవివ్వండి. మండుతున్న ధరలపైనా తీవ్రమవుతున్న నిరుద్యోగంపైనా దళితులపై జరుగుతున్న దాడులపైనా మైనారిటీల్లో పెరుగుతున్న అభద్రతపైనా ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం అన్యాయం. అవినీతిపరులకు బీజేపీని కేరాఫ్ గా మార్చి రాజకీయ ప్రత్యర్థులపై కక్షగట్టి పెడుతున్న కేసులను ఎలాంటి ఆధారాలు లేకుండా చేస్తున్న అక్రమ అరెస్టులను తెలంగాణ ప్రజలే కాదు యావత్ భారత సమాజం గమనిస్తోంది దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసిన కాంగ్రెస్ కు ఏ దుస్థితి పట్టిందో త్వరలో బీజేపీకి కూడా దేశ ప్రజానీకం అదే గుణపాఠం చెప్పి తీరుతుంది. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అదే రాజ్యాంగాన్ని కాలరాయడం భావ్యమా.? అవే రాజ్యాంగ సంస్థలను దెబ్బతీయడం ధర్మమా.? నాడు కాంగ్రెస్ పాలనలో దేశం ఎమర్జెన్సీని చూసింది నేడు బీజేపీ హయాంలో అనధికార ఎమర్జెన్సీని చవిచూస్తోంది ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇంకెన్ని నిర్బంధాలు విధించినా రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం.! తెలంగాణ హక్కులను కాపాడుకుంటాం.!" అని కేటీఆర్ పోస్ట్ చేశారు.

# గుజరాత్ పెత్తనమా.? తెలంగాణ పౌరుషమా.?

రాష్ట్రానికి పట్టిన చీడ పీడ అయిన కేసీఆర్ ను వదిలించుకున్నామన్నారు. ఓటర్లు చంద్రశేఖర్ రావు లాంటి పాము తోక, నడుముపై తొక్కారని అందుకే చిన్నగా పడగలేస్తుందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. నామా నాగేశ్వరరావుకు మద్దతుగా కేసీఆర్ చేసిన ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపైనా రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రంలో హంగ్ వస్తుందని నామా నాగేశ్వరరావు మంత్రి అవుతారంటే దాని అర్థం ఏమిటని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ వేరు వేరు కాదని రేవంత్ రెడ్డి అన్నారు. రెండు పార్టీల ఆలోచనలు, ఎన్నికల విధానం ఒక్కటేనని అన్నారు. ఆరూరి రమేష్ ను బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి పంపారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీని గెలిపించడానికి బీఆర్ఎస్ కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలారా మీ ఆత్మ గౌరవాన్ని బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని అన్నారు.

### పొత్తు క్లియర్

కేసీఆర్ మాటలతో బీజేపీ బీఆర్ఎస్ పొత్తు స్పష్టమైపోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎన్నికల ముందు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుందని.. ఎన్నికల తర్వాత కేసీఆర్ తో పొత్తు పెట్టుకోబోతుందని రేవంత్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఏకమై బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్టే ఉందని అటు ఇటు ఎక్కుడు దిగుడే సరిపోతుందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను రెండు లక్షల మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. అంబేడ్కర్ సిద్ధాంతాలను అవలంబిస్తూ కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు ఇచ్చింది కాబట్టే అనేక మంది దళిత, గిరిజనులు ప్రజాప్రతినిధులు అయ్యారని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు రిజర్వేషన్లు రద్దు చేస్తామని మాకు 400 సీట్లు ఇవ్వాలని కోరుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

# తెలంగాణలో డబుల్ ఆర్ ట్యాక్స్

విస్తృత చర్చ నడుస్తోందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే గూటి పక్షులని మోడీ విమర్శించారు. ప్రజలు భవిష్యత్ కోసం దాచిన సొమ్మును దోచేసే కుట్ర చేస్తోందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తే ప్రజల సొమ్ముకు రక్షణ ఉండదని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే వారసత్వ పన్ను విధించబోతోందన్నారు. ప్రజల ఆస్తుల్లో 50 శాతం లూటీ చేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్నారు ప్రధాని మోడీ. అవినీతి రాకెట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు భాగస్వాములని ప్రధాని మోడీ దుయ్యబట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో భారీ కుంభకోణానికి పాల్పడిందన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి పాత్ర ఉన్నప్పటికీ బీఆర్ఎస్ తొక్కిపెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం స్కాంను తొక్కిపెడుతోందని విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి దోస్తీ బయటపడిందని విమర్శించారు.

### నేను బ్రతికున్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడతా

కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం అంటే ఎప్పుడూ గౌరవం లేదని మండిపడ్డారు ప్రధాని మోడీ. మొదటి రోజు నుంచీ రాజ్యాంగం, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ధ్వజమెత్తారు. మొదట రాజ్యాంగంలో రామాయణ, మహాభారత చిత్రాలు ఉండేవని వాటిని కాంగ్రెస్ తొలగించిందని గుర్తు చేశారు. అధికార దాహంతో నెహ్రూ, ఇందిర రాజ్యాంగాన్ని పదే పదే అవమానించారని మండిపడ్డారు. ఎమర్జెన్సీని విధించి ప్రజల హక్కులను కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని పేద ప్రజల కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదన్నారు. లంబాడి సమాజానికి కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలని కుట్ర చేస్తోందని మోడీ అన్నారు. నరేంద్ర మోడీ బ్రతికున్నంత వరకు రాజ్యాంగం రద్దు కాదని, రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత తనదేనని ప్రధాని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లను కాపాడతామని అన్నారు. ముస్లింలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇచ్చే ప్రయత్నాన్ని అడ్డుకుంటానని స్పష్టం చేశారు.

### ఫేక్ వీడియోలపై ప్రధాని మోడీ ఆగ్రహం

మరోవైపు, రిజర్వేషన్లపై తమ నేతలపై ఫేక్ వీడియోలు చేసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు ప్రధాని మోడీ. ఇదంతా డబుల్ ఆర్ పనేనంటూ పరోక్షంగా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఫేక్ వీడియోలు చేసినవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఫ్యామిలీ సూసైడ్ కలకలం

## - డాక్టర్ కుటుంబం ఆత్మహత్య..

**విజయవాడ** నగరంలో డాక్టర్ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడంకలకలం రేపింది. కుటుంబ సభ్యులు ఐదుగురు భార్యా భర్త, ఇద్దరు పిల్లలు, ఒక వృద్ధురాలు గా గుర్తించారు. విజయవాడ గురునానక్ నగర్ లో ఘటన జరిగింది. ఆత్మహత్యలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఘటన స్థలానికి పోలీస్ కమిషనర్ రామకృష్ణ వచ్చారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తో విచారణ చేస్తున్నారు

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు మృతి

## - తల్లి, కొడుకుకు తీవ్ర గాయాలు



**ఏలూరు** ఏలూరు జిల్లా పెదపాడు మండలం ,కలపర్రు నేషనల్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం డివైడర్ ను ఢీకొనడంతో సంఘటన స్థలంలో తండ్రి, కూతురు దుర్మరణం పాలయ్యారు. కొడుకు, తల్లి పరిస్థితి విషమంగా ఉండడంతో నేషనల్ హైవే అంబులెన్స్ లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విజయవాడ దుర్గ గుడిని దర్శించుకుని తిరిగి ఏలూరు వస్తుండగా ప్రమాదం జరిగింది.

# రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉంది

**ఖమ్మం** కూసుమంచి మండలం కేంద్రం లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో కార్నర్ మీటింగ్ జరిగింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పదేళ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయని ఆయన ఈరోజు మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ, 500 కె గ్యాస్ పథకాలు అమలు చేసాం. రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉంది. మేము వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ చేయించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నాం. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్దాలు మాట్లాడుతున్నాడని అన్నారు.

గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారు. రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తాం, ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ,ఎస్టీలకు 6 లక్షలు ఇస్తాం ఈదేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారు. మీరందరూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.



# పరిశ్రమలో తగినంత గుర్తింపు రాలేదు

## - అగ్ర కథానాయిక ఇలియానా

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా అగ్ర కథానాయకుల సరసన అలరించారు ఇలియానా. తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను నటించిన ఓ బాలీవుడ్ చిత్రం తర్వాత దక్షిణాదిలో అవకాశాలు తగ్గాయన్నారు. '2012లో అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కిన 'బర్ఫీ'లో ప్రధానపాత్ర పోషించాను. అప్పటికే నేను దక్షిణాదిలో ఫుల్ బిజీ. బర్ఫీ కథ చాలా నచ్చింది. అలాంటి చిత్రాల్లో అవకాశాలు అరుదుగా వస్తాయనిపించింది. దాన్ని వదులుకోవడం తెలివి తక్కువతనంగా భావించాను. అందుకే ఓకే చేశా. అనుకున్నట్లుగానే అది ప్రేక్షకాదరణ పొందింది. దీంతో అందరూ నేను దక్షిణాదిని వదిలేసి బాలీవుడ్‌కు మకాం మార్చానని అనుకున్నారు. ఇక సౌత్ ఫిల్మ్స్‌లో నటించనని భావించారు. ఆ అపోహతోనే నాకు అవకాశం ఇచ్చేందుకు దర్శకనిర్మాతలు ఆసక్తి చూపలేదు. బాలీవుడ్‌కు వెళ్లాక నేను సినిమాలు ఎంపిక చేసే విధానంలో మార్పు వచ్చింది. చాలా సెలక్టివ్‌గా వ్యవహరించా. ఏ పని అయినా నిజాయితీగా చేస్తా. నా పాత్రకు వందశాతం న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాను. కానీ పరిశ్రమకి వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా.. నాకు రావాల్సిన గుర్తింపు రాలేదనిపిస్తుంది. దానికి కారణం కూడా తెలీదు' అని చెప్పారు.తాజాగా ఇలియానా 'దో ఔర్ దో ప్యార్'తో ప్రేక్షకులను పలకరించారు. విద్యాబాలన్, ప్రతిక్ గాంధీలు ఇందులో కీలకపాత్రలు పోషించారు. ఇటీవల విడుదలైన ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ అందుకుంది. కొన్ని నెలల క్రితం ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది.

# చకచకా తండేల్ షూటింగ్



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న చిత్రం తండేల్ చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో పోషిస్తోంది. తండేల్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఇప్పటికే అక్కినేని అభిమానులను ఖుషీ చేస్తోంది.తండేల్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ఎ÷-లాట్‌ఫాం నెట్‌ప్లిక్స్ దక్కించుకోగా.. తండేలా స్ట్రీమింగ్ రైట్స్‌ను నెట్‌ప్లిక్స్ రూ.40 కోట్లకు సొంతం చేసుకుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన వర్కింగ్ స్టిల్ ఒకటి బయటకు వచ్చింది. చైతూ, సందీప్ వేద్, జబర్దస్త్ మహేశ్, చందూ మొండేటి అండ్ టీం షూటింగ్ లొకేషన్‌లో తీసిన స్టిల్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. తండేల్‌లో సాయిపల్లవి పోషిస్తున్న సత్య పాత్ర ఇంట్రడక్షన్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. తండేల్ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో చైతూ అనుకోకుండా పాకిస్థాన్ పాక్ ప్రాదేశిక జలాల వెంబడి అరెస్టైన మత్స్యకారుడి పాత్రలో కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తండేల్ 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.




# లవ్ డ్రామా సినిమాలంటే ఇష్టం

## - నటి మాళవికా మోహన్

మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో తెలిసిందే! ప్రస్తుతం ఆమె చేతిలో తమిళంలో 'తంగలాన్', తెలుగులో 'రాజా సాబ్', హిందీలో 'యుధ్ర' చిత్రాలున్నాయి. అయితే ఈ మూడు చిత్రాలు షూటింగ్‌కు విరామం రావడంతో ఆమె కాస్త చిల్ అవుతున్నారు. ఇటీవల ఫారిన్ ట్రిప్ వేసిన ఆమె ప్రస్తుతం ఇంట్లో ఉంటూ అభిమానులతో నెట్టింట ముచ్చట్లు పెడుతున్నారు. 'ఆస్క్ మాళవిక' అంటూ ట్విటర్‌లో క్వశ్చన్ అండ్ ఆన్సర్ సెషన్ నిర్వహించారు. ఆమె నటిస్తున్న చిత్రాలు, ఇష్టాయిష్టాల గురించి పలువురు నెటిజన్లు అడగగా, ఓ నెటిజన్ మాత్రం అసహనానికి గురయ్యే ప్రశ్న అడిగాడు. ఇంతకీ అతను అడిగిన ప్రశ్న ఏంటంటే.. 'గ్లామర్ షో చేయడం కాకుండా పాత్రకు తగ్గట్లు యాక్ట్ చేయడం ఎప్పుడు మొదలుపెడతారు' అని అడిగాడు. ఆ ప్రశ్నకు అసహనానికి లోనైన మాళవిక 'నేను చేయను. నీకు ఏమైనా ఇబ్బందా?' అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చింది. 'ఫీల్ అవ్వకండి మేడమ్', 'మీరు అలాంటి వారికి ఎందుకు ఆన్సర్ ఇస్తారు' అంటూ మరికొందరు అభిమానులు ఆమెను కూల్ చేశారు. తనకు లవ్ డ్రామా, రొమాంటిక్ కామెడీ, థ్రిల్లర్ జానర్ సినిమాలంటే చాలా ఇష్టమని చెప్పారు. కథానాయికల్లో అనుష్కాశెట్టి, సమంత అంటే చాలా ఇష్టమని, ఫస్ట్ సెలబ్రిటీ క్రష్ హృతిక్ రోషన్ అని తెలిపింది.

# శబరి నుంచి అలసిన ఊపిరి పాట విడుదల



కోలీవుడ్ బ్యూటీ వరలక్ష్మి శరత్‌కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న నటిస్తోన్న చిత్రం శబరి. అనిల్ కట్జ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మల్టీలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. ఇప్పటికే మేకర్స్ శబరి ప్రపంచాన్ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన వీడియోలో? వరలక్ష్మి శరత్‌కుమార్ బైక్‌పై స్టైలిష్ గా రైడ్ చేస్తున్న విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం నుంచి అలసిన ఊపిరి సాంగ్‌ను లాంఛ్ చేశాడు డైరెక్టర్ కరుణకుమార్.

వరలక్ష్మి సోలో ట్రాక్ సినిమాకు హైలెట్‌గా నిలవనుందని విజువల్స్ చూస్తే అర్థమవుతోంది. ఈ సందర్భంగా కరుణకుమార్ మాట్లాడుతూ.. పాట లిరిక్స్, విజువల్ ప్రెజెంటేషన్ నాకు బాగా నచ్చాయి. సినిమాలో చూపించిన తల్లీ కూతుళ్ల సెంటిమెంట్ యూనివర్సల్ స్థాయిలో ఉంది. సినిమా కోసం టీమ్ తమ మనస్సు పెట్టి పనిచేసింది. వరలక్ష్మి లేడీ ఓరియెంటెడ్ పాత్రలో అద్భుతంగా నటిస్తోంది. దర్శకుడు అనిల్ కట్జ్ చాలా ఆసక్తికరమైన విషయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడని మాత్రం ఖచ్చితంగా చెప్పగలనన్నాడు. వరలక్ష్మి శరత్ కుమార్ కూతురితో కలిసి అటవీ ప్రాంతంలో ఉన్న ఓ ఇంటికొస్తుంది. అయితే ఆ ఇంట్లోకి గుర్తు తెలియని ఆగంతుడు ప్రవేశిస్తాడు. ఇంతకీ ఆ ఇంట్లో ఏం జరిగిందనేది సస్పెన్స్ లో పెడుతూ కట్ చేసిన వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ వీడియోతో సినిమాలో థ్రిల్లింగ్‌కు గురి చేసే అంశాలున్నట్టు చెబుతున్నాడు. శబరి చిత్రంలో గణేశ్ వెంకట్రామన్, మిమే గోపి, సునయన, శశాంక్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. మహర్షి కొండ్ల సమర్పణలో మహేంద్ర నాథ్ కొండ్ల నిర్మిస్తున్న ఈ చిత్రంలో బేబి కృతిక, రాజశ్రీ నాయర్, భద్రమ్, ఫణి, కృష్ణ తేజ, ప్రభు, అర్చన అనంత్, కేశవ్ దీపక్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ఎగ్ ఫ్రీజింగ్ చేయించా

## నటి మెహ్రీన్ వెల్లడి



ఇటీవల హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చేసిన కామెంట్స్ ఫిల్మ్ వర్గాల్లో హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుత రోజుల్లో సరైన రిలేషన్ షిప్ దొరకడం చాలా కష్టమని.. అందుకే తాను ఎగ్ ఫ్రీజింగ్ గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. దీంతో అసలు ఎగ్ ఫ్రీజింగ్ అంటే ఏంటీ ? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఎగ్ ఫ్రీజింగ్ అంటే వయసులో ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన అండాల్ని భద్రపరచుకోవడం. కావాల్సినప్పుడు పిల్లలను కనే వెసులుబాటు కల్పిస్తోన్న ఈ సంతాన పద్ధతిని చాలా మంది హీరోయిన్స్ పాటిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ ఈ ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోగా.. ఇప్పుడు హీరోయిన్ మెహ్రీన్ కూడా ఆ జాబితాలో చేరారు. తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకున్నానని.. గత రెండేళ్లుగా దీనికోసం ప్రయత్నిస్తున్నట్లు ఓ వీడియోను షేర్ చేస్తూ అసలు విషయం బయటపెట్టింది. 'ఇది నా వ్యక్తిగత విషయం.. కానీ అందరితో పంచుకోవాలా ?వద్దా? అని చాలాసార్లు ఆలోచించాను. కానీ నాలాంటి చాలా మంది మహిళలు ఈ ప్రపంచంలో ఉన్నారు. ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి ?ఎప్పుడు పిల్లలను కనాలి ? అని ఇంకా నిర్ణయించుకోలేకపోతున్నారు. భవిష్యత్తు కోసం ఇది చాలా ముఖ్యం అని నేను భావించాను. దీని గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడడం లేదు. కానీ ఇప్పుడు మారుతున్న టెక్నాలజీ సాయంతో మన కోసం మనం మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. తల్లి కావాలనేది నా కల. కానీ అందుకు కొన్ని సంవత్సరాలు ఆలస్యం కావచ్చు. అందుకే ఈ ఎగ్ ఫ్రీజింగ్. ఆసుపత్రులంటే భయం ఉన్న నాలాంటి వారికి ఇది పెద్ద సవాలుగా మారింది. ఎందుకంటే హార్మోన్ల ఇంజక్షన్స్ కారణంగా నేను ఆసుపత్రికి వెళ్లిన ప్రతిసారీ కళ్లు తిరిగి పడిపోయాను. ఇది విలువైదేనా అని అడిగితే కచ్చితంగా అవును అని చెబుతాను. మీరు ఏ పని చేసినా మీకోసమే చేయండి.. ఇందుకు ఎప్పుడూ నా పక్కనే ఉన్న నా గైనకాలజిస్ట్ డాక్టర్ రిమ్మీ.. మా అమ్మకు ధన్యవాదాలు' అంటూ మెహ్రీన్ రాసుకొచ్చారు. ప్రస్తుతం మెహ్రీన్ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరలవుతుంది.

# నన్ను తిడితే ఏం వస్తుంది.?

## - ఢిల్లీ నుంచి వచ్చి భయపెడితే భయపడతానా.?

- తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి ఓటేద్దామా? అని ప్రశ్న
- ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ ఇచ్చిన వారికి ఓటేయాలని పిలుపు
- మోదీ తన కంటే పెద్దవారు, అనుభవం ఉన్నవారు సూచనలివ్వాలన్న రేవంత్ రెడ్డి
- తనను కేసీఆర్ జైల్లో పెడితే తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్య



రంగారెడ్డి (ప్రశ్న న్యూస్) ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ సీఎం కేసీఆర్‌లపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. చేవెళ్ల లోక్‌సభ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా మంగళవారం రాత్రి బడంగ్‌పేట, బాలాపూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా తట్టుకుని నిలబడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చారని కొనియాడారు. బీఆర్ఎస్ కారు కారా?నాకు పోయిందని ఇక తిరిగి రాదని, తూకానికి వేయాల్సిందేనని రేవంత్ ఎద్దేవా చేశారు. డిసెంబర్‌లో జరిగిన సెమీఫైనల్స్‌లో బీఆర్ఎస్‌ను ఓడించి ఫైనల్స్‌కు వచ్చామని, ఫైనల్స్‌లో బీజేపీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దామని పార్టీ శ్రేణులకు రేవంత్ పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో కేసీఆర్‌ను చేర్చుకునేది లేదని స్పష్టం చేశారు. కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని 12 ఎంపీ సీట్లు గెలిస్తే నామా నాగేశ్వరరావు కేంద్రమంత్రి అవుతారని కేసీఆర్ చెబుతున్నారని మండిపడ్డారు. ఎవరి చెవిలో పువ్వు పెడతారు? ఇండియా కూటమి నేతలు.. కారును దగ్గరకు కూడా రానీయరని రేవంత్ తేల్చి చెప్పారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలిచి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయబోతన్నామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ జీవితంలో సీఎం పదవి అనేది ఇక లేదు. సబితా ఇంద్రా రెడ్డి ఉదయం కారు గుర్తు అంటున్నారు.. సాయంత్రం కమలం గుర్తు అంటున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను ప్రధాని మోడీ రద్దు చేస్తే కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని రేవంత్ నిలదీశారు. విశ్వేశ్వర్ రెడ్డి రాజ్యసభకు వెళితే మంచిదని హితవు పలికారు. జహీరాబాద్‌లో కేసీఆర్ ప్రసంగాన్ని మోడీ కాపీ కొట్టారు తప్ప కొత్తదనం ఏమీ లేదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనను తిడితే మోడీకి ఏం వస్తుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోడీ ఏమిస్తారో ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. మోడీని గద్దె దించే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు నిద్రపోకూడదని అన్నారు.

# పోలవరం నిర్వాసితులకు
# 1 కోటి రూపాయల విరాళం

## - ప్రకటించిన పవన్ కళ్యాణ్



**పోలవరం (ప్రశ్న న్యూస్)** ఇల్లు, వాకిలి లేక తట్టా బుట్టా చేతబట్టుకుని నలిగిపోతున్న పోలవరం నిర్వాసితులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ విరాళం ప్రకటించారు. తన కష్టార్జితం నుండి 1 కోటి రూపాయల విరాళం ఇస్తున్నట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెంలో మంగళవారం నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.

### పోలవరం పూర్తి చేయడం కూటమి సర్కార్ ముఖ్య ఉద్దేశం

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం అనేది కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ప్రాజెక్టును నిర్మించడానికి కేంద్రం సుముఖంగానే ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిర్వాసితులైన 1.6 లక్షల మందికి పునరావాసం కల్పించడం అనేది ప్రాజెక్టులో కీలకమన్నారు. ఇందుకోసం సుమారు రూ. 33వేల కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అవసరం అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తగిన మొత్తంలో భరించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఒక ఏటీఎంలా వినియోగించుకుంది తప్పితే ప్రాజెక్టు పూర్తికి కనీసం చొరవ చూపలేకపోయిందని విమర్శించారు. ఈ అద్భుతమైన ప్రాజెక్టును అందించేందుకు వారే చొరవ తీసుకొని ప్రతి వస్తువు కొనుగోలులో ఒక పైసా చొప్పున పోలవరం ఆర్ అండ్ ఆర్ సెస్ నిధికి సొమ్ములు అందించాలన్నారు. ఇలా 6 నెలలు సెస్ నిధికి డబ్బు జమ అయితే ప్రాజెక్టును 2027 కల్లా పూర్తిస్థాయిలో నిర్మించుకోవచ్చని చెప్పారు. 'గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 72 శాతం మేర పూర్తయ్యింది. మిగతా పనుల్ని పూర్తి చేయకుండా వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే రివర్స్ టెండరింగ్ అంటూ కొత్త విధానాల పేరు చెప్పి ప్రాజెక్టును అటకెక్కించారు. నిధులు అవసరమైనప్పుడు బిల్లులు పెట్టుకోవడం కేంద్ర నుంచి నిధులు తెచ్చుకోవడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ఏటీఎం యంత్రంలా వైసీపీకి పోలవరం ఉపయోగపడింది. అతి పెద్ద ప్రాజెక్టును, ఆంధ్రప్రదేశ్ కు తలమానికంగా మారే అద్భుత ప్రాజెక్టు నిర్మాణాన్ని వైసీపీ పూర్తి నిషేధిత ప్రాంతంగా చేసి అక్కడ ఏమీ జరుగుతుందో కూడా బయటకు వారు తెలుసుకోలేని విధంగా చేసింది. ప్రాజెక్టు గురించి మంత్రులను అడిగితే వెటకారపు సమాధానాలు, వెకిలి భావాలు పలికించడం తప్ప ప్రాజెక్టు గురించి ఎప్పుడు మాట్లాడలేదని' పవన్ కళ్యాణ్ విమర్శించారు.

### ప్రాజెక్టు నిర్మాణానికి ముందుకు కదులుదాం

వైసీపీ పాలనలో మద్యం అమ్మకాల్లో రూ. 41వేల కోట్లు, ఇసుక దోపిడీలో రూ. 45 వేల కోట్లు పక్కదారి పట్టాయని పవన్ ఆరోపించారు. అవినీతి చేయకపోతే పోలవరం ఎప్పుడో ప్రజలకు అందుబాటులోకి వచ్చేదన్నారు. కేంద్రం పెద్దలను పోలవరం గురించి అడిగితే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సంక్లిష్టత తెలియజేశారు. ప్రాజెక్టు నిర్మాణం కంటే పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయడం ప్రధానమన్నారు. పోలవరం ప్రాజెక్టును నిర్మించుకోవడం 5 కోట్ల ఆంధ్రుల బాధ్యతగా తీసుకుందాం, ప్రాజెక్టు ముంపులో సర్వం కోల్పోయి ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేసిన గిరిజనులకు అండగా నిలిచే బాధ్యతను తీసుకుందామని పిలుపునిచ్చారు. ప్రజల వద్ద నుంచి పైసా పైసా కూడబెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి ముందడుగు వేయాలన్న పవన్ ఈ సెస్ నిధికి మొదటగా తాను సొంత డబ్బు రూ.1 కోటిని పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సెస్ నిధికి జమ చేస్తానని స్పష్టం చేశారు. మోదీతో ఉన్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకొని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి తగిన సాయం కోరతాను. ఆరు నెలల్లో సెస్ ద్వారా సేకరించిన సొమ్మును పునరావాసానికి వినియోగించి 2027 కల్లా పోలవరంతో పాటు అనుబంధ ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత తీసుకుందామని పవన్ కళ్యాణ్ అన్నారు. వైసీపీ పాలనలో జలవనరుల శాఖ మంత్రికి నీళ్ల గురించి తెలియదు. పోలవరం ప్రాజెక్టు బతుకు వ్యధలు కనిపించవు అని ఎద్దేవా చేశారు. ప్రతి సభలోనూ తండ్రిలేని బిడ్డను అని చెప్పుకొనే జగన్ కు పోలవరం ప్రాజెక్టు ముంపులో ఊళ్లు లేని బిడ్డలు, రోడ్డున పడ్డ బిడ్డలు కనిపించలేదా అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ రూ. 33 వేల కోట్ల ఇవ్వడానికి ముందుకురాని వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేసేందుకు రూ.1300 కోట్లు, మళ్లీ వాటిని తొలగించేందుకు మరో 1000 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

# 'ఆర్ ట్యాక్స్'పై మోదీ విచారణ జరిపించాలి

- రేవంత్ రెడ్డి ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని మోదీ చెప్పారన్న కేసీఆర్ - నరేంద్ర మోదీ, రేవంత్ రెడ్డి ఒక్కటేనని విమర్శ
- రేవంత్ రెడ్డితో మిలాఖత్ లేకుంటే విచారణ జరిపించాలన్న కేసీఆర్
- బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే తెలంగాణకు నీళ్ళు, నిధులు వస్తాయన్న బీఆర్ఎస్ అధినేత



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎలాంటి మిలాఖత్ లేకుంటే ప్రధాని నరేంద్ర మోదీ తను చెప్పిన 'ఆర్ ట్యాక్స్'పై ఈడీ, ఆదాయపు పన్ను శాఖతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేశారు. మంగళవారం కేసీఆర్ కొత్తగూడెంలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చారని, మెదక్ సభలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేశాడని తెలిపారు. ఆయన చెప్పింది నిజమే అయితే వారు మిలాఖత్ కాకుంటే దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కానీ మోదీకి అది చేతకాదన్నారు. పైకి మాత్రమే తాము వేరు అన్నట్లుగా నాటకాలు ఆడుతున్నారని, కానీ మోదీ, రేవంత్ ఇద్దరూ ఒక్కటేనని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే తెలంగాణ నదుల నీళ్లు తెలంగాణకు దక్కుతాయని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వస్తాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల కథ అయిపోయిందన్నారు. అందుకే బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తన కంఠంలో ప్రాణమున్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కుల గురించి పోరాడుతూనే ఉంటానన్నారు. మీ బిడ్డగా ఆనాడు తెలంగాణ రాష్ట్రం తెస్తానని చెప్పానని తన ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ తీసుకు వచ్చానన్నారు. అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని చూసుకున్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో మతవిద్వేషాలు ఎక్కడా కనిపించలేదన్నారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు


- అయినా మళ్లీ అబద్ధాలతో మోసం చేసే యత్నం
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**ఖమ్మం** (ప్రశ్న న్యూస్): పదేళ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలపై స్పందించకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతున్నారని మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలపై ఇంతవరకు స్పందించలేదన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, చిప్ప అందించిన ఘనుడు కెసిఆర్ అన్నారు. మంగళవారం కూసుమంచిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయని ఆయన ఈరోజు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ.500 కే గ్యాస్ పథకాలు అమలు చేశామని తెలిపారు. రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. తాము వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ కట్టించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నామన్నారు. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ దేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

## కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

**న్యూఢిల్లీ** (ప్రశ్న న్యూస్): రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. '400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేసారు. నాతోపాటు మా పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్యమంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు' అని అమిత్ షా అన్నారు. తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫేక్ వీడియోలతో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఎప్పుడైనా..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రక్షించేది బీజేపీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చేది కూడా బీజేపీనే అని చెప్పారు. ఇదే విషయాన్ని తాను గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి కూడా చెప్పినట్లుగా అమిత్ షా గుర్తుచేశారు. గౌహతిలో విలేకరుల సమావేశంలో అమిత్ షా ఈ కామెంట్స్ చేశారు. 2023లో హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన వీడియోను ఎడిట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. అందులో అమిత్ షా.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడినట్లుగా ఉంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను కేంద్ర హోంశాఖ సీరియస్ గా తీసుకుంది. హైదరాబాద్ తో పాటుగా పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై స్పందించారు. 'దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అది ఆ రాష్ట్ర శాంతిభద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది' అని తెలిపారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588